

# నేడు జిల్లాలో పొంగులేటి పర్యటన

**పాలేరు నియోజకవర్గంలోని ప్రజా పాలన సభలకు హాజరు**

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 02, జనవరి 2024 16 పేజీలు



# రాజకీయ వత్తిళ్లకు.. గురికావద్దు

**ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 01:** స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతిఒక్కరు జీవించాలని సుఖసంతోషాలతో ముందుకు సాగాలని రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హితవు పలికారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ పెద్ద ఎత్తున తరలివచ్చిన వారితో మమేకమై ఆనందోత్సవాల్లో పాల్గొన్నారు. తొలుత తన స్వగృహంతో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలుకరించి ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం నగరంలో

2 లో..

**స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించండి**
**-గత పీడన నుండి విముక్తి**
**-ప్రజాభీష్టం మేరకు పాలన సాగిస్తా**
**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హితవు**





# న్యూ ఇయర్ జోష్

**అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు**
**2024కు స్వాగతం పలికిన ప్రజలు**
**ఉన్నత లక్ష్యాలతో కొత్త వసంతంలోకి అడుగు**
**కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ**
**ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

ఖమ్మం, ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. 2024కు స్వాగతం పలుకుతూ పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పారు. గ్రామ, పట్టణ వీధులన్నీ యువకుల సందడితో నిండిపోయాయి. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నినాదాలు చేశారు. అర్ధరాత్రి ఒంటి గంట వరకు నూతన సంవత్సర వేడుకల్లో మునిగితేలారు. అర్ధరాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికారు. గ్రామ వీధుల్లో హ్యాపీ న్యూ ఇయర్ అంటూ నినాదాలు చేస్తూ యువకులు సందడి చేశారు.



# భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్న టేకులపల్లి పోలీసులు

16వ పేజీలో...

**- సుమారు 120 కేజీల గంజాయి పట్టివేత**
**- వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్**



9వ పేజీలో...

# రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యత నివ్వాలి

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**



16వ పేజీలో...

# ఖమ్మంకు చేరిన అయోధ్య రాముల వారి అక్షింతలు



16వ పేజీలో...

# నేటి నుంచి ఆరు గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

# రాజకీయ వత్తిళ్లకు గురికావద్దు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజలంతా గతిపీడన నుండి బయటపడి విముక్తి పొందారని వివరించారు. ఎటువంటి రాజకీయ వత్తిడులకు గురికావద్దని హితవు పలికారు పౌరులంతా సుఖసంతోషాలతో జీవించాలని సుదీర్ఘకాలం పాటు వీరు చేసిన సేవలు అభివృద్ధి చెందాలని భగవంతుని ప్రార్థిస్తు అన్ని మతాలను, జాతులను ఏకతాటిపై నిలిపే ప్రయత్నమే తన ముందున్న కర్తవ్యం అన్నారు. ప్రజాభీష్టం మేరకే పాలన సాగిస్తామని ఎవరిని కూడా ఇబ్బందులు పెట్టడం తన ఉద్దేశ్యం కాదని పేర్కొన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన అన్ని వర్గాల ప్రజల రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. గతంలో మాదిరి ఎవరూ కూడా భయాందోళన చెందవద్దని ప్రశాంతంగా వారి వారి జీవనాలను సాగిస్తు ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా ఎదురొడ్డి నిలబడి అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన కేకును మంత్రి తుమ్మల కోసి ఆనందోత్స వాల్లో పాలుపంచుకున్నారు. నగరంలో తెదేపా కార్యాలయానికి స్వయంగా వెళ్లి అక్కడ కూడా కేక్ కట్ చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నగరంలోని రైల్వేస్టేషన్ వద్ద హాలీంభాయ్ టీ స్టాల్ లో ప్రజలతో కలిసి మంత్రి టీ ని సేవించారు. నగర పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పావురాన్ని వదిలి నాయకులు కార్యకర్తల సమక్షంలో ఒకరినొకరు కరచాలనం చేసుకొని గత ఎన్నికల్లో జ్ఞాపకాలను పని చేసిన తీరుతెన్నులను అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో వివిధ శాఖల్లో అధికారులు ,ఉద్యోగులు సిబ్బంది ,యూనియన్ నాయకులు, కాంగ్రెస్‌శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు.

# న్యూ ఇయర్ జోష్

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సంవత్సరం యువకులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని కేకులు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త లక్ష్యాలతో నూతన వసంతంలోకి అడుగిడారు. అనుకున్న లక్ష్యాలు విజయవంతంగా పూర్తి కావాలని కోరుకున్నారు. ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు నూతన శకం ప్రారంభమైందన్నారు. ప్రజాపాలన మొదలవడంతో రాష్ట్రంలో ప ండుగ వాతావరణం నెలకొందన్నారు. సచివాలయంలో ప్రజలు స్వేచ్ఛగా వచ్చి విన్నపాలను అందజేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందన్నారు. ఈ విధమైన పాలన కోసం ప్రజలు ఎదురు చూశారని, తెలంగాణ కోసం పోరాటం చేసి సాధించుకున్నారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు.



## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

భద్రాచలం, ప్రభాతవార్త:

నూతన సంవత్సర సందర్భంగా సోమవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని భద్రాచల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దర్శించుకున్నారు. ముందుగా దేవస్థానం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవి, ఏఈఓ శ్రావణ్ కుమార్, సూపరింటెండెంట్‌సాయిబాబా,ప్రధానార్చకుల ు ఘన స్వాగతం పలికారు. భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థాన అభివృద్ధి కొరకు ఈవో సూచనలు, సలహాలకు అభివృద్ధి దృశ్య నేను ఖచ్చితంగా ఈవోకి సహకరించి భద్రాచల సీతారమచంద్ర స్వామివారి దేవస్థాన అభివృద్ధికి తోడ్పడుతానని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో భద్రాచలం నియోజకవర్గం ప్రజలందరికీ మంచి జరగాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, భారతదేశ సుభిక్షంగా వర్ధిల్లాలని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని వేడుకున్నట్లు వివరించారు. అనంతరం రాజ వీధిలో ఉన్నటువంటి ప్రధాన అర్చకులు కోటి రామ స్వరూప స్వగృహంలో ఏర్పాటు చేసిన శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవత మూర్తులను ఎమ్మెల్యే దర్శనం చేసుకున్నారు. భద్రాచల ప్రాంత అభివృద్ధికి భద్రాచల పట్టణ అభివృద్ధికి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన అభివృద్ధికి పలు సూచనలతో సలహాలతో పురప్రముఖులందరూ మంచి సలహాలతో భద్రాచల నియోజకవర్గ, పట్టణ అభివృద్ధికి పలు సూచనలు ఇవ్వాలని, వాటిని పూర్తి చేసే విధానంలో నేను ముందుంటానని నూతన సంవత్సర సంద ర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. వీరితో పాటు బీఆర్ఎస్ డివిజన్ నాయకులు రాళ్లపల్లి రమే ష్ గౌడ్, తాండ్ర నరసింహారావు, రేపాక పూర్ణచందర్‌రావు, మల్లెల లోకేష్, మామిడి పుల్లారావు, బషీర్, శేషం, భాస్కర్, పట్టణ పుర ప్రముఖులు గాదె మాధవ రెడ్డి, చావా లక్ష్మీ నారాయణ, తాళ్లపూడి రాము పాల్గొన్నారు.

# విజయవంతం అయిన ఖమ్మం జిల్లా వడ్డెర సంఘం మహాసభ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

సోమవారం ఖమ్మం జిల్లాలో వడ్డెర్ల మహాసభ టీటీడీ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ మహాసభలో నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా రాయల సీతయ్య, జిల్లా కార్యదర్శిగా కుంచపు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులుగా బత్తుల వీరబాబు, 22 మందితో జిల్లా కమిటీని 9 మంది సభ్యులతో క్రమశిక్షణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథులుగా విద్యావంతులు వేదిక రాష్ట్ర చైర్మన్, కో చైర్మన్ పి.స్వర్ణ కుమార్, చింతల జ్యోతిబసు, రాష్ట్ర నాయకులు దేరంగుల బ్రహ్మం, తమ్మిశెట్టి వెంకట్ నారాయణ, చల్ల హనుమంతరావు, దుందుగులు రాంబాబు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో ఉన్న మండల నియోజకవర్గ కమిటీలు ఏర్పాటు చేస్తానని, తర్వాత కుల సంఘ భవనం నిర్మాణానికి స్థలం, నిధులను ఏర్పాటు చేస్తానని, వడ్డెరులకు సంబంధించిన సంక్షేమ పథకాలను మన కులస్తులకు అందేలా ఎల్లవేళల కృషి చేస్తానని, అదేవిధంగా అందరిని కలుపుకొని పనిచేస్తానని అన్నారు. ఈ మహాసభలో బత్తుల తిరుమలరావు, తమ్మిశెట్టి పరశురాం, దేరంగుల రాంబాబు, రామకృష్ణ, చింతలంకరణ లక్ష్మయ్య, రామనాథం, వేముల వెంకట మల్లయ్య, రామారావు, శ్రీను, వెంకటేశ్వర్లు, బండారు నరేష్, దే చిన్న, గుంజ వీరబాబు, చల్లారని సంపంగి వెంకటాచలం, నగేశ్వరరావు, వీరన్న, శివ, రఘు, గణేష్, ఆటకుంట ఏడుకొండలు, తమ్మిశెట్టి కృష్ణ, సోమరాజు పాల్గొన్నారు.

# ఘనంగా వార్త పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

-ఆవిష్కరించిన భద్రాద్రి దేవస్థాన ఈవో రమాదేవి, ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు



భద్రాచలం, ప్రభాతవార్త :

వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవి, స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావులు ఆవిష్కరించారు. ముందుగా వార్త రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నం ఆదేశాల మేరకు భద్రాచలం రిపోర్టర్లు సొల్లేటి శ్రీ, బోనాల లక్ష్మీనరసింహనాయుడు, బోనాల లలితజ్యోతిలు క్యాలెండర్‌లకు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఈవో ఎల్.రమాదేవి చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని రాజవీధిలో గల దేవస్థాన ప్రధాన అర్చకుడు కోటిరామస్వరూప్ నివాసంలో డా.తెల్లం వెంకట్రావును మర్యాదపూర్వకంగా కలిసి వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. వార్త పత్రిక ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వానికి మధ్య వారధిలో పనిచేస్తుందని, నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ అనేక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తుందని అన్నారు. వార్త పత్రిక ఇంకా దినదినాభివృద్ధి జరగాలని, మరిన్ని కథనాలు ప్రచురించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి వెంట సహాయ కార్యనిర్వహణాధికారి ఏ.శ్రావణ్‌కుమార్, సూపరింటెండెంట్ ఎల్. సాయిబాబా ఉండగా ఎమ్మెల్యే వెంట ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ నాయకుడు రాళ్లపల్లి రమేష్ గౌడ్, తాండ్ర నరసింహారావు, రేపాక పూర్ణచందర్‌రావు, బషీర్, శేషం, భాస్కర్, పట్టణ పుర ప్రముఖులు చావా లక్ష్మీనారాయణ, తాళ్లపూడి రాము తదితరులు ఉన్నారు.

## రిటైర్డ్ డ్రైవర్ నాగేశ్వర్రావు మృతి పట్ల డ్రైవర్ల సంఘం సంతాపం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



పదవి విరమణ చెందిన ప్రభుత్వ డ్రైవర్ ఎం.నాగేశ్వరరావు(80) సోమవారం అకాల మరణం చెందారు. నగరంలోని కరుణగిరి ప్రాంతంలో కేకే రెసిడెన్షియల్‌లో నివాసం ఉంటున్న నాగేశ్వరరావు మృతి పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.హాకీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.పంతులు సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నాగేశ్వరరావు అకాల మరణం చెందటం విచారకరమన్నారు. నాగేశ్వరరావు ఆత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు.

## రిటైర్డ్ డ్రైవర్ ఖాసిం మృతి పట్ల డ్రైవర్ల సంఘం సంతాపం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



వ్యవసాయ శాఖలో పనిచేస్తూ పదవి విరమణ చెందిన ప్రభుత్వ డ్రైవర్ ఎండి.ఖాసీం(75) సోమవారం అకాల మరణం చెందారు. నగరంలోని పార్సి బంధం ప్రాంతంలో గల హుసెని మసీదు సమీపంలో మృతి చెందారు. ఖాసీం మృతి పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.హాకీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.పం తులు సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలి పారు. ఖాసిం అకాల మరణం చెందటం విచారకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని మోతి మసీ దులో ఖాసిం భౌతిక కాయం ఖనన కార్యక్రమం నిర్వహించనున్నట్లు హాకీమ్ ప్రకటించారు.

## ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి విశ్వబ్రాహ్మణులు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

సోమవారం నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా భద్రాద్రి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవిలను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు అనుగోజు నరసింహాచారి, ప్రధాన కార్యదర్శులు పెందోట సత్యనారాయణ, కోశాధికారి విక్రం, సంఘ నాయకులు దార్ల బ్రహ్మానందం, అనుగోజు నాగభూషణం పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ వారికి బంగారు కళ్ళు బహూకరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద గల శ్రీకనకదుర్గమ్మ తల్లి దేవస్థానంలోని అమ్మవారికి సోమవారం కిలారు ప్రకాష్ – రూప్సీ దంపతులు బంగారు కళ్ళును సమర్పించారు. ఈ బంగారు కళ్ల 5 గ్రాముల బరువు ఉన్నట్లు దేవస్థాన కార్యనిర్వాధికారి వెల్లడించారు. అర్చక స్వాములు ప్రకాష్-రూప్సీ దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

### నలుగురు యువకులకు గాయాలు

**కొణిజర్ల, జనవరి 1 ,(ప్రభాతవార్త):** నూతన సంవత్సర వేడుకల వేళ కొణిజర్ల మండల పరిధిలో పల్లిపాడు సమీపంలో ఉన్న కోల్డ్‌స్టోరేజ్ వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో నలుగురు యువకులకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై శంకర్‌రావు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఆంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. క్షతగాత్రులది ఖమ్మం దగ్గర పాండురంగాపురం అని గాయపడిన ఒకరు తెలిపాడు.







# పొంగులేటి రాఘవరెడ్డి స్మారక స్థూపం వద్ద నివాళులు

**కల్లూరు, జనవరి 1, (ప్రభాతవార్త):** సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి సోమవారం కల్లూరు మండలంలో పర్యటించిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తండ్రి కీ.శే. పొంగులేటి రాఘవరెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా వారి స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. అలాగే పట్టణ పరిధిలోని శాంతినగర్ చర్చినందు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని క్రైస్తవ మహిళలకు


వర్ధంతి కార్యక్రమానికి హాజరైన వారి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామంలోని చైతన్య నగర్‌లో పలు చర్చిల నందు నూతన


వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ 2024 సంవత్సరంలో ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆ భగవంతుని ఆశీస్సులు మీ మన అందరి మీద ఉండాలని భగవంతుని ప్రార్ధించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్





చీరలు పంపిణీ చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శాంతినగర్ కాలనీలో కీ.శే. కొత్తపల్లి వెంకటేశ్వరరావు 2వ సంవత్సరం వేడుకల్లో పాల్గొని, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరు అంబేద్కర్ నగర్‌లో సిఎస్ఐ, కెఎస్ఎస్, గోపాలకుంటలోని కృపా వర్షిప్ సెంటర్ నందు డిసెంబర్ 31వ తేది నూతన సంవత్సర నాయకులు పసుమర్తి చందర్‌రావు, కెఎస్ఎస్ చర్చి పాస్టర్ పి. దయాకర్, కృపా వర్షిప్, సెంటర్ చర్చి పాస్టర్ సమర్పణ పాల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, దైవజనులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులు, ఎమ్మెల్యే కోరంను కలిసిన వ్యవసాయాధికారులు

**కామేపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను సోమవారం వ్యవసాయాధికారులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం డివిజన్ సహాయవ్య వసాయ సంచాలకులు ఏ.శ్రీనివాస రావు, కామేపల్లి ఏవో బి.తారాదేవి, జిల్లా


వ్యవసాయ శాఖాధికారి ఎం.విజయనిర్మల, డీపీవో ఆఫీస్ సహాయ వ్యవసాయ సంచాలకులు టెక్నికల్ బి.సరిత, మండల వ్యవసాయ శాఖాధికారులు బి.కిషోర్‌బాబు, ఖమ్మం ఏడీఏ ఆఫీసుకు చెందిన ధనూరి బాలరాజు తదితరులు


మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏడీఏ శ్రీనివాసరావు, ఏవో బి.తారాదేవి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఆదర్శ రైతు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి తదితరులను కూడా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# గోపాల్ మృతి పట్ల సంతాపం

**నార్కట్‌పల్లి, జనవరి I ప్రభాతవార్త:** మండలంలోని గోపలాయపల్లి గ్రామానికి చెందిన మచ్చ గోపాల్ అకాల మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్. సోమవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# నేరాలు-దారుణాలు

## క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవాలి: డాక్టర్ గొల్లమందల నోవా

### వృద్ధులకు వితంతువులకు చీరలు, దుప్పట్లు వితరణ



**కొణిజర్ల, జనవరి01,(ప్రభాతవార్త):** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రతిఒక్కరూ క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవాలని వైరా చర్చి ఆఫ్ క్రైస్ట్ మిషన్ డైరెక్టర్, క్రీస్తు సంఘ సువార్తికులు డాక్టర్ గొల్లమందల నోవా తెలిపారు. సోమవారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని చిన్నమునగాల క్రీస్తు సంఘ ప్రార్ధన మందిరంలో జరిపిన వేడుకల్లో భాగంగా ప్రజలకు క్రీస్తు బోధనను తెలిపారు. అనంతరం గ్రామంలో కొందరు వృద్ధులు, వితంతువులకు చీరలు, దుప్పట్లు బహూకరించారు. ఈ సందర్భంగా గొల్లమందల నోవా మాట్లాడుతూ ప్రపంచ మానవాళిని రక్షించుటకు దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును భూమి మీదకు పంపి ప్రపంచానికి రక్షణ అనుగ్రహించారని, అంతటి మహోన్నతమైన యేసుక్రీస్తు చూపిన మార్గంలోనే ప్రపంచ మానవాళి రక్షణ ఉందని, ఆయన ప్రపంచానికి ప్రేమ, జాలి, దయ, కరుణ, శాంతి వంటి ఉన్నతమైన గుణ లక్షణాలను ప్రపంచానికి అందించారని, వాటి ద్వారానే ఒకరినొకరు ప్రేమ కలిగి దేవుని యందు భయభక్తులు యదార్ధతను కలిగి ఉండాలని, అందరూ సన్మార్గంలో నడుచుకోవాలని, దేవుని ఎదుట పరిశుద్ధులుగా ఉండాలని కోరారు.

## రోడ్డుప్రమాదంలో ఇద్దరు మృతి



**దమ్మపేట, జనవరి 1 (ప్రభాతవార్త):** నూతన సంవత్సర వేల మండలంలో పెను విషాదం చోటు చేసుకుంది. ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీ కొనడంతో ఇద్దరు మరణించడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పెదగొల్లగూడెం రహదారిలో ఎదురెదురుగా టివిఎస్ ఎక్సెల్, పల్సర్ బైక్‌లు అదుపుతప్పి ఢీ కొన్నాయి. దీంతో అప్పారావుపేటకు చెందిన రేగుల నర్సింహారావు(40) అక్కడికక్కడే మరణించగా మిగతా ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. కాగా వారిని హుటాహుటీన 108లో ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా దిబ్బగూడెంకు చెందిన బుద్ద పుల్లారావు(40) పరిస్థితి విషమించి మరణించారు. మరో వ్యక్తికి కాళ్ళు, చేతులు విరగడంతో చికిత్స పొందుతున్నాడు. అందరూ నూతన సంవత్సర వేడుకల్లో ఉత్సాహంగా ఉండగా ప్రమాద బాధితుల కుటుంబాల్లో మాత్రం తీవ్ర విషాదం నెలకొంది. పోలీస్‌లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## లెక్చరర్ల సంఘం కార్యవర్గం ఎన్నిక

**నడిగూడెం జనవరి 1 (ప్రభాతవార్త):** తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం 711 జిల్లా కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈసమావేశంలో సూర్యాపేట జిల్లా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షులుగా గోరెంట్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా నందిగామ ఈశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిరువురు నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్లగా పనిచేస్తున్నారు. వీరు ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం తెలిపారు. లెక్చరర్ల సమ స్యల పరిష్కారంకోసం పనిచేస్తామని వారు హామి ఇచ్చారు. ఎన్నికపట్ల కొందరు లెక్చరర్లు హర్షం ప్రకటించారు.




## టీటీడీ దయనందిని క్యాలెండర్, డైరీ అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన స్వామి వారి 2024 దయనందిని, క్యాలెండర్, ప్రసాదాలను హిందూ ధర్మ ప్రచార పరిషత్ లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ధర్మాచార్య కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావుకు అందించారు. ఎమ్మెల్యేతో పాటు భద్రాచలం, దుమ్ముగూడెం మండలాలకు చెందిన పలువురు రాజకీయ, ప్రముఖులు, వైద్యాధికారులు, అర్చకస్వాములకు, పత్రికా విలేకర్లకు అందించారు. ప్రతి సంవత్సరం తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన నూతన సంవత్సర దయనందిని క్యాలెండర్, ప్రసాదాలను ధర్మాచార్య నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అందిస్తుంటారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ .. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన ప్రసాదాన్ని దయనందిని క్యాలెండర్‌లను అందుకోవడం ఎంతో ఆనందదాయకమని వారు తెలిపారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడైన చెరుపల్లి గ్రామానికి చెందిన పాకాలపాటి వెంకన్నరాజు ఆధ్వర్యంలో చెరుపల్లి పరిసర ప్రాంత వృద్ధులకు సోమవారం దుప్పట్లను పంపిణీ చేశారు. సినీ నిర్మాత విజయవర్మ, సినీ హీరో ఆదిత్యఓం సహకారంతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ .. సినీ నిర్మాత, హీరో ఏజెన్సీలోని వృద్ధులకు అందిస్తున్న ఈ సహకారం మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మున్నావర్, పలువురు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి బాలుడు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం ప్రగళ్ళపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రాయగట్టు గ్రామానికి చెందిన తుర్రం నాగేంద్రబాబు (6) అనే బాలుడు ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతిచెందాడు. మృతుడు నాగేంద్రబాబు తన ఇంటికి సమీపంలో ఉన్న చెరువు వద్ద ఆడుకుంటూ వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువులో పడ్డాడు. పొలం పనులు చేస్తున్న స్థానికులు గమనించి చెరువు వద్దకు చేరుకుని బాలుడిని బయటకు తీయగా అప్పటికే నాగేంద్రబాబు మృతిచెందాడు. తుర్రం ధర్మయ్య, సుమిత్రలకు ముగ్గురు సంతానం ఉండగా ఇద్దరు ఆడపిల్లలు, ఒక బాలుడు (నాగేంద్రబాబు) ఉండగా నాగేంద్రబాబు ప్రమాదవశాత్తు మృతిచెందడంతో గ్రామం కన్నీరుమున్నీరైంది.

**-పరామర్శించిన సీపీఐ నాయకులు**

తుర్రం నాగేంద్రబాబు మృతిచెందిన విషయం తెలుసుకున్న సీపీఐ పార్టీ నాయకులు,సీపీఐ మండల సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్ రాయగట్టు గ్రామం వెళ్ళి మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. సీపీఐ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శ రాయగట్టు గ్రామానికి చెందిన తుర్రం నాగేంద్రబాబు అనే బాలుడు చెరువులో మునిగి మృతిచెందాడని తెలియగానే బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, జుంజురి జైసింహా, జిలకర్ర గంగరాజు, పొడియం సుబ్బారావు, నోముల రామిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# నమ్మకమైన నాయకురాలు

**-ఎన్నో ఉద్యమాలు చేసి శ్రామికులకు అండగా నిలిచిన పద్మ**

**-మారుమూల గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు ఉద్యమాలు చేపట్టిన చరిత్ర ఆమెది**

**అంగన్‌వాడీ, శ్రామికులు, ఆశా వర్కర్‌లకు అండగా సీఐటీయూ జిల్లా కోశాధికారి పద్మ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




సీపీయం పార్టీకి అనుబంధంగా ఉన్న సీఐటీయూలో చురుకుగా పాల్గొని పార్టీకి, శ్రామిక వర్గాలకు అంగన్‌వాడీ సిబ్బందికి ఆశావర్కర్‌లకు, కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యలను, వారి కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి ఉద్యమాలు చేసి నమ్మదగిన నాయకురాలిగా పేరుపొందిన సీఐటీయూ జిల్లా కోశాధికారి జిలకర పద్మ(గిరగాని పద్మ) జిల్లాలోని కార్మికులకు, శ్రామికులకు సుపరిచితురాలు. కార్మికులు, కర్షకులు, శ్రామిక మహిళలకు అండగా ఉంటూ కష్టనష్టాల్లో సీఐటీయూ ఆదేశాలను పాటిస్తూ అనేక ఉద్యమాలు చేపట్టిన చరిత్ర ఆమెది. వరంగల్ జిల్లాలో జన్మించి 1998వ సంవత్సరంలో దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గ్రామమైన కే.లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని వివాహం చేసుకుని దుమ్ముగూడెం మండలంలో అడుగు పెట్టింది. తొలుత వీవోఏగా సీఆర్పీగా పనిచేసింది. ఆనాడు ఆమె యొక్క ధృఢ సంకల్పాన్ని గమనించిన సీపీయం నాయకులు ఐద్వాలోకి ఆహ్వానించారు. ఎర్రజెండా ఉద్యమాల నేపథ్యంలో జన్మించిన ఆమె ఐద్వా డివిజన్ నాయకురాలిగా పనిచేస్తూ మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ మహిళలకు అండగా నిలిచి అనేక ఉద్యమాల్లో పాల్గొని అందరి మన్ననలు పొందింది. తొలుత 2006వ సంవత్సరంలో సీపీఐ పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న పద్మ అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం సీఐటీయూ జిల్లా కోశాధికారిగా రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలుగా కొనసాగుతుంది. జిల్లాలో సీఐటీయూ పోరాటాలు చేసే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ కార్మికుల శ్రామికుల మహిళలకు అండగా నిలిచి మంచి పేరును సంపాదించుకున్న ఘనత ఆమెదే. గత కొన్ని సంవత్సరాల క్రితం అంగన్‌వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని చౌక దుకాణాలకు సరఫరా చేసేవారు. అక్కడి నుండి అంగన్‌వాడీ కేంద్రాలకు అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలు సొంత ఖర్చులతో తరలించే వారు. ఆ సమస్యను ఆనాటి ఐసీడీఎస్ కమీషనర్ దివ్య దృష్టికి తీసుకువెళ్ళి అంగన్‌వాడీ టీచర్‌లు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని అనేక చర్చలు జరిపారు. ఈమె చేసిన చర్చల వల్ల ఆనాటి కమీషనర్ దివ్య అంగన్‌వాడీకు అందించే బియ్యాన్ని నేరుగా అంగన్‌వాడీ కేంద్రానికి తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ సమస్య తొలుత పద్మ ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రం అంతా అమలు అయ్యేలా చేసిన ఘనత జిలకర పద్మదే. గతంలో అశ్వారావుపేటలోని అంగన్‌వాడీ టీచర్ అనుమానాస్పద మృతి చెందగా ముగ్గురు పిల్లలు ఉన్న ఆ టీచర్ కుటుంబానికి న్యాయం చేయాలని ఉద్యమాలు చేపట్టింది. ఆమె ఉద్యమాల ఫలితంగా ఐసీడీఎస్ కమీషనర్ దివ్య ఒక్కొక్క సంతానానికి రూ.50వేలు చొప్పున అందివ్వగా మృతిచెందిన అంగన్‌వాడీ టీచర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చేయడంలో ఈమె పాత్ర ఎంతో కీలకం. దుమ్ముగూడెంలోని మిషన్ భగీరథ, ఎస్.ఎల్.ఎస్ పవర్ ప్రాజెక్టు కార్మికులకు అండగా ఉంటూ వారి జీత భత్యాలు చెల్లింపు విషయంలో గుత్తేదారులు చేస్తున్న అలసత్వంపై పోరాటాలు నిర్వహించి కార్మికులకు అండగా నిలిచారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు, ఉద్యమాలు, చేసి అంగన్‌వాడీ సిబ్బందికి, ఆశావర్కర్‌లకు, శ్రామిక, కార్మికులకు అండగా నిలిచిన ఘనత పద్మకే దక్కింది. సీపీయం పార్టీలో, సీఐటీయూలో చురుకుగా పాల్గొంటూ పేద,బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలబడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తూ అందరి మన్ననలను పొందుతుంది.

## మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చర్ల ప్రభాతవార్త:



జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులను చర్ల కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీ రామకృష్ణ(ఆర్‌కే), డిసిఎంఎస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్, మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ శిరిపురపు శివ, ఎస్‌సి సెల్ మండల నాయకులు తోటమల్ల వరప్రసాద్‌లు సోమవారం ఖమ్మంలో క్యాంపు కార్యాలయంలో తుమ్మలను పొంగులేటి స్వగ్రామం నారాయణ పురంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి భద్రాద్రి రాముడి తీర్థ ప్రసాదాలు మెమెంటో అందజేశారు. అనంతరం మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మొరంపల్లి బంజర భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు, కేక్ కటింగ్, భోజన కార్యక్రమం కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ, వైస్ సర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, యూనియన్ గౌరవ అధ్యక్షులు అలవాల సీతారం రెడ్డి, యూనియన్ గౌరవ సలహాదారుడు యన్నం వెంకటేశ్వర నాయుడు, యూనియన్ అధ్యక్షులు బత్తుల వెంకటరావు, యూనియన్ ఉపాధ్యక్షులు నగులూరి వీరారెడ్డి, యూనియన్ రిజిస్ట్రేషన్ అధ్యక్షులు పొక్కుల రవి, యూనియన్ రిజిస్ట్రేసన్ సెక్రెటరీ శ్రీనివాసరావు, యూనియన్ ట్రెజరర్ పొందు దినేష్, జాయింట్ సెక్రెటరీ పాపి రెడ్డి, గ్రామ పెద్దలు సార్‌రెడ్డి దామోదర్ రెడ్డి, రోడ్డ పుల్లారెడ్డి, సోము ఆదిరెడ్డి, పేరం సత్యనారాయణ రెడ్డి, యూనియన్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సాయి మందిరంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. 31 రాత్రి 12 గంటలకు బాబా వారికి మేలుకొలుపు హారతితో భక్తులందరూ జైజై ధ్వనాల పలుకుతూ హారతిలో పాల్గొన్నారు. ఉదయం బాబాకు నూతన వస్త్రాలు స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి పాడారు. భద్రాచల వాస్తవ్యులు ఉంగరాల వెంకట్రావు లక్ష్మీ దంపతులు, వారి కుమారుడు సాయి దీప్ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రతి ఏటా జనవరి 1న ప్రత్యేక పూజల అలంకరణ అన్నదానం కార్యక్రమాలు జరిపిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో జనవరి ఒకటిని పురస్కరించుకొని బాబావారిని దర్శించుకున్నారు. దాతను ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి గోత్ర నామాలతో అర్చన జరిపి బాబా వారి మెమెంటో అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సాకేతపురిలో గడప గడపకు శ్రీరాముడి అక్షింతలు

సారపాక, ప్రభాతవార్త:

సోమవారం సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయం వద్ద అయోధ్య శ్రీ రామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సారపాక గ్రామానికి సంబంధించిన గడపగడపకు శ్రీరామ అక్షింతలు పంపిణీ చేయుటకు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీరామ స్పర్శ అక్షింతలు, కరపత్రములు, శ్రీరాముల వారి చిత్రపటం వితరణ చేయడానికి, నాలుగు గ్రూపులుగా ఏర్పడి, బస్తీ ప్రముఖులు, స్వచ్ఛంద రామ భక్తులు వెళ్ళారు. తీర్థ క్షేత్ర మండల ప్రముఖ్ పీసపాటి నాగభూషణ్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్ శర్మ, అనిల్, గోవర్ధన్, రాంప్రసాద్, శ్రీనివాసరెడ్డి, ఎం.వి.సుబ్రహ్మణ్యం, సుమన్, అధిక సంఖ్యలో మహిళా భక్తులు, సాకేతపురి ఆంజనేయ స్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.




# సహాయం చేయడానికి మంచి మనసు ఉండాలి : బిపి నాయక్

బోనకల్, జనవరి 01, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మాణిక్యమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల్లో కాంగ్రెస్ నాయకుడు బిపి నాయక్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. ఈ నూతన సంవత్సరంలో కూడా సవాళ్లను ఎదుర్కొంటూ ధైర్యంగా ప్రతి ఒక్కరూ విజయం సాధించాలని అభిలాషించారు. ట్రస్ట్ అధినేత అంతోటి శివ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి గుర్తింపు పొందారని ఆలయ నిర్మాణంలో ఉన్న చర్చి పనులకు ఆర్థిక వితరణ చేస్తూ మరోసారి పెద్ద మనసు చాటుకున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు, మహిళలు, ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు నాయకులు పాల్గొన్నారు.





# మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నడిగూడెం, జనవరి 1 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అర్ధరాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికారు. గ్రామ వీధుల్లో హ్యాపీ న్యూ ఇయర్ అంటూ నినాదాలు చేస్తూ యువకులు సందడి చేశారు. కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని, అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని కోరుకున్నారు. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కొత్త దుస్తులు ధరించి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంగ్ల నూతన సంవత్సరంలో శుభాలు కలగాలని భగవంతున్ని ప్రార్ధించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఇళ్ల ముందు మహిళలు ఆకర్షణీయంగా రంగు రంగులతో ముగ్గులు వేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకట నర్సయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్, కాంగ్రెస్ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


మునగాల, జనవరి 1 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు చేపట్టారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని, అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని కోరుకున్నారు. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. ఇళ్ల ముందు మహిళలు ఆకర్షణీయంగా రంగు రంగులతో ముగ్గులు వేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఆంగ్ల నూతన సంవత్సరంలో అన్ని విజయాలు కలగాలని ఆకాంక్షించారు. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి కొత్త దుస్తులను ధరించి స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి నుండి సిఐ వీరరాజనేయులు, ఎస్ఐ లోకేష్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. రహదారుల వెంట ప్రమాదాలు జరగకుండా పెట్రోలింగ్ చేపట్టారు. ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, జడ్పీటీసీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, సొసైటీ ఛైర్మన్ కందిబండ సత్యనారాయణ, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్యలు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కలకోవలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మునగాల, జనవరి 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని కలకోవ గ్రామంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. గ్రామంలోని బొడ్రాయి సెంటర్ వద్ద గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పనస నిర్మల శ్రీనివాస్, మహేశ్వరి మైసయ్య, దొంగరి అప్పారావు, పనస సింహాద్రి, దొంతగాని రవిబాబు, చిర్రా శ్రీనివాస్, తిప్పని వీరయ్య, పనస విజయ్, శంకర్, పెద్ద శ్రీను, పనస ఆంజనేయులు, బొడ్డుపల్లి శ్రీనివాసరావు, జూకూరి ప్రవీణ్, సైదులు, పులి రాంబాబు, రమేష్, సైదులు, స్వామి, గుండు భద్రమ్మ, రాచకొండ సైదమ్మ, బొందమ్మ తదితరులు పాల్గొన్నారు.



## భోజనశాల నిర్మాణానికి రూ.25వేలు విరాళం

నడిగూడెం జనవరి 1 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డిసాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికిగాను నారాయణ పురం గ్రామానికి చెందిన అత్తూరి శ్యాంసుందర్‌రెడ్డి,విజయ దంపతులు విరాళం ప్రకటించారు. 25వేలు సోమవారం సాయిసేవాసమితి ట్రస్టు సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ట్రస్టు సభ్యులు దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఆలయకమిటి అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా న్యూ యర్ వేడుకలు

-వేడుకల్లో పాల్గొన్న ఎస్సై సాంభమూర్తి



గణపురం, జనవరి 1, ప్రభాతవార్త

మండలంలో నూతన సంవత్సర వేడుకలను మండలంలోని ప్రజలు ఆటపాటల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. రాత్రి 12గంటలకు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకొని నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలకేంద్రంలో ఎస్సై మచ్చ సాంభమూర్తి యువకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అల్లర్లు లేకుండా న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఈవేడుకల్లో ఆవుల కిరణ్, తోట నవీన్, కొండపర్తి ప్రమోద్, దేవేందర్, పేర్ల, అఖిల్, ఆరెల్లి అభి వినోద్, రమేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో అయోధ్య అక్షింతలకు పూజలు

కాటారం, జనవరి 1, ప్రభాతవార్త



అయోధ్యపురి పట్టణంలో శ్రీరామ మందిరం నిర్మాణం సందర్భంగా అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య నుండి వచ్చిన లక్షింతలను, రామ మందిరం ఫోటోలను, తీర్థక్షేత్ర కరపత్రాలను విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు జంగ సమ్మయ్య, బిజెపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అక్షింతలు, రామమందిరం ఫోటో తీర్థక్షేత్ర కరపత్రములను పూజచేసి పలువురు భక్తులకు అందజేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఈనెల 15వ తేదీ వరకు ప్రతి ఇంటికి అక్షింతలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 22జనవరి2024 రోజున అయోధ్యలో శ్రీ బాల రాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న సమయంలో ఆరోజున ప్రతి ఇంట్లో దీపావళి పండుగలా జరుపుకొని సాయంత్రం సూర్యుడు అస్తమించిన తరువాత తమ ఇంటి ముందు కనీసం ఐదు దీపాలు వెలిగించాలని కోరారు. ఈకార్యక్రమంలో రామ భక్తులు, హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ జ్ఞాపకార్థం జిలేబి పంపిణీ

కాటారం, జనవరి 1, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి మజీద్‌వాడలో సోమవారం సీనియర్ జర్నలిస్ట్ వేముల శ్రీశైలం గౌడ్ జ్ఞాపకార్థం వారి సోదరుడు, సీనియర్ పాత్రికేయులు వేముల రాజు జిలేబి పంపిణీ చేశారు. నూతన సంవత్సరంను పురస్కరించుకొని మజీద్ వాడ ప్రజలకు సోదరుని జ్ఞాపకార్థంగా జిలేబిని పంపిణీ చేయడం జరిగిందని వేముల రాజు తెలి పారు. మజీద్‌వాడ ప్రజలు నూతన సంవత్సరం సందర్భంగా నోరు తీపిని చేపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని అభి నందించారు. ఈకార్యక్రమంలో మజీద్‌వాడ ప్రజలు,పాల్గొన్నారు.




# రసవత్తరం నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు

భద్రాచలం (ప్రభాతవార్త):

భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న 28వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ మ్యాచులు రసవత్తరంగా సాగుతున్నాయి. సోమవారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో పీసీసీ పాల్వంచ, మార్నింగ్ స్టార్ భద్రాచలం జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పాల్వంచ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 150/8 పరుగులు సాధించారు. ఈ జట్టులోని నవీన్ 34 బంతుల్లో 35 పరుగులు చేశారు. అనిల్ 20 బంతుల్లో 28 పరుగులు చేశారు. 151 విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన మార్నింగ్ స్టార్ భద్రాచలం జట్టు 15.3 ఓవర్లలో 88 పరుగులు చేసి పరాజయం పాలయ్యారు. పిసిసి జట్టు ఆటగాడు అనిల్ కుమార్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ప్రముఖ విద్యావేత్త చావా లక్ష్మి నారాయణ చేతుల మీదుగా అందించారు. మధ్యాహ్నం జరిగిన రెండో మ్యాచ్‌లో ఆర్‌సీసీ




లెవెన్ పాల్వంచ, బ్లాస్టర్స్ లెవెన్ భద్రాచలం జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీసీ పాల్వంచ జట్టునిర్ణీత 20 ఓవర్లలో 173 పరుగులు చేశారు. ఈ జట్టులోని శ్రీధర్ 43 బంతుల్లో 51 పరుగులు, వెంకీ 36 బంతుల్లో 47 పరుగులు సాధించారు. అనంతరం 174 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన బ్లాస్టర్స్ భద్రాచలం జట్టు 14.5 ఓవర్లలో 106 పరుగులు చేసి పరాజయం పాలయ్యారు. ఆర్‌సీసీ జట్టులో సందీప్ 4 వికెట్లు తీసాడు. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎంపికైన సందీప్‌కు నెహ్రూ కప్ గౌరవ సలహాదారులు ఎస్‌కే.అజీమ్ మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ ఫౌండర్ తోటమళ్ల బాలయోగి, కన్వీనర్ సలీం, సెక్రటరీ మడిపల్లి నాగార్జున, కోశాధికారి సదానందం, గుమ్ములూరి శ్రీనివాస్, ఎస్‌డీ.పాషా, సలీమ్, గోపి, విజయ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాల స్థావరంపై పోలీసుల దాడి

### 17 మందిపై కేసు నమోదు

### 43000వేల రూపాయలు స్వాధీనం

ములకపల్లి ప్రభాతవార్త :



మండల పరిధిలో జిన్నలగూడెం గ్రామ శివారులో జరుగుతున్న పోడి పందాల స్థావరంపై సోమవారం ట్రాన్స్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. 17కోడి పుంజులు,రూ.43160నగదు, 14సెల్ ఫోన్లు, 32 బైకులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే గండ్రప్రోలు శివారులో స్థానిక ఎస్ఐ రాజమౌళి ఆధ్వర్యంలో కోడిపందాల స్థావరాలపై దాడి చేసి ఇద్దర్నిఅదుపులోకి తీసుకున్నారు. రెండు పుంజులు, 1000రూపాయల నగదును స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ తెలిపారు. ఇది ఇదిలా ఉంటే కోడి పందాల దగ్గర పట్టుకున్న తమను ఎస్ఐ విచక్షణా రహితంగా కొట్టారంటూ బాధితులు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తమ గోడును వెల్లగక్కడం చర్చానీయంశమైంది. బాధితులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..తాము కోడి పందాల నిర్వహిస్తున్న క్రమంలో ఎస్ఐ తమను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి పరుష పదజాలంతో దూషిస్తూ తీవ్రంగా కొట్టారని వాపోయారు. ఈ విషయం తెలుసుకుని స్టేషన్‌కు వచ్చిన అధికార పార్టీ నాయకులు బాధితులను కొట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా ఉంటే నిందుతులపై కేసు నమోదు చేయాలి కానీ కొట్టడం ఏంటని జరిగిన ఘటనపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై స్థానిక ఎస్ఐ వినయ్‌ను వివరణ కోరగా నిందితులను కొట్టలేదని మందలించడం జరిగిందని తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బండారు తిరుపతిరావు, కనకం వెంకటేశ్వర్లు, వడ్డే సత్యం, సయ్యద్ సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా అయోధ్య రాముల వారి అక్షింతల కలశపూజ శోభయాత్ర

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:

సోమవారం భద్రాచలం పట్టణంలో శ్రీ అయోధ్య అక్షింతల కలశ పూజ, శోభాయాత్ర నిర్వహించారు. ముందుగా తాతగుడి శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయం నుండి అయోధ్య శ్రీ రామచంద్ర స్వామివారి సేవిత అక్షింతలు పట్టణంలోని అన్ని ప్రాంతాలకు పంపిణీ చేసేందుకు కలశ పూజ స్థానిక శ్రీ సీతారాముల చంద్ర స్వామి వారి ఆలయంలో వేద పండితులతో పూజా కార్యక్రమం నిర్వహించారు. శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్, బీజేపీ, భద్రావల రామ భక్తులు, వ్యాపారవేత్తలు, వివిధ హిందూ సంస్థల వారు పాల్గొన్నారు. 500 సంవత్సరాల పోరాటం అయోధ్య ఉద్యమం, అయోధ్య అక్షింతల ప్రధాన్యత ఈనెల జనవరి 22వ తారీఖున అయోధ్య రామ జన్మభూమిలో స్వామివారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం గురించి వివరించారు.



## ప్రెస్ క్లబ్‌లో అంబరాన్నంటిన న్యూఇయర్ సంబరాలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సోమవారం న్యూఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచగ రాములు ఆధ్వర్యంలో న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేసి పాత్రికేయులకు అందజేశారు. గత 12 సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్‌లో ప్రతి ఏడాది నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని, ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల విషయంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని, ప్రజలకు, ప్రభుత్వాన్ని మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కారం చూపాలన్నారు. ఇళ్లు, ఇండ్ల స్థలాలతో పాటు రేషన్ కార్డులు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాత్రికేయులు తమ కలానికి పదును పెట్టి అక్షరసత్యమైన కథనాలు రాస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా నిలుస్తున్నారన్నారు. అనంతరం మిఠాయి బాక్సులను పాత్రికేయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మండపాటి వెంకటరెడ్డి, కోశాధికారి జక్కిరెడ్డి మల్లారెడ్డి, జాయింట్ సెక్రటరీ బర్ల జోష్, గౌరవ సలహాదారులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, గుద్దేటి ప్రవీణ్, కొండారెడ్డి, ప్రచార కార్యదర్శి వీవీవీ చారి, సహాయ కార్యదర్శులు రాము, క్లబ్ సభ్యులు రామకృష్ణ, మారుడి చంద్రశేఖర్ రెడ్డి, గొడపర్తి రాంబాబు, తేజావత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంకు శుభాకాంక్షలు తెలిపిన అటవీశాఖ సిబ్బంది

అశ్వాపురం,జనవరి01,ప్రభాతవార్త:

2024నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండల అటవీశాఖ సిబ్బంది పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరులోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ రమేష్ సారపాక డీఆర్‌ఓ బి వెంకటేశ్వర్లు గొందిగూడెం డీఆర్‌ఓ వి వీరబాబు అశ్వాపురం డీఆర్‌ఓ బి శంకర్ మొండికుంట ఎఫ్‌బీఓ కె రమేష్ అశ్వాపురం ఎఫ్‌బీఓ బి బాబూరావు ఇరవెండి ఎఫ్‌బీఓ ఇ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబానికి సన్మానం

భూపాలపల్లి, జనవరి01, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5వ గని ఆవరణలో ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబాలను ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానం చేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేసిన ఎల్ చంద్రు, బి ఎల్లయ్యలను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, మల్లికార్జునరావు, పి నారాయణమూర్తి, ప్రకాష్, కే తిరుపతిరెడ్డి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కుమారస్వామి, ఎస్ సత్తి, వి రాజేందర్, కొండపల్లి శ్రీనివాస్, టి రమేష్, టి శ్రీనివాస్, వీరన్న, సాంబయ్య, బి శ్రీనివాస్, జి సాంబయ్య, చింతల రాంచంద్రం, ఎండి హసన్, మల్లేష్, కే తిరుపతి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన

### మాజీ ఎస్సారెస్పీ చైర్మన్ ఆకుల రవన్న



టేకుమట్ల, జనవరి 01, ప్రభాతవార్త

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు, టేకుమట్ల మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన కుటుంబాలను మాజీ ఎస్సారెస్పీ చైర్మన్ ఆకుల రవీందర్ సోమవారం పరామర్శించిన, మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన చింతల రాజయ్య, వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన గట్టు మధునమ్మ, గుండ మల్లమ్మ, కసాగని రాజమ్మ, ఉమ్మనవేని బక్కయ్య వీరవేని బాలయ్య, కుటుంబాలను పరామర్శించి మరణాన్నికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారి కుటు ంబాలకు మనోధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పైనాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, మండల ఉపాధ్యక్షులు మోత రాజమౌళి మాదం కొమురయ్య, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్ కోశాధికారి శాస్త్రాల కిరణ్, బీసి సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, సట్ల కొమురయ్య, శ్యామ్‌రావు, వెల్లంపల్లి, గ్రామ ఉపసర్పంచ్ రాజిరెడ్డి, పున్నం సాంబయ్య అరకొండ రాజయ్య, మాదుగుల వీరయ్య, కిరణ్ రావు, పొన్నం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకుంటా: కొత్వాల

*పాల్వంచ, జనవరి 1 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధిలో తనవంతుగా కృషి చేస్తానని ప్రభుత్వం ద్వారా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటానని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో సందడి వాతావరణం నెలకొంది. నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళల, ప్రజలు వందల సంఖ్యలో విచ్చేసి కొత్వాలకు శుభాకాంక్షలు తెలిపారు.



ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

*జూలూరుపాడు, జనవరి 1 - ప్రభాతవార్త:*



నూతన సంవత్సర ప్రవేశాన్ని పురస్కరించుకొని సోమవారంవైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలుసుకొని శాలువాలతో సత్కరించి బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలతో కలిసి మెలిసి నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంఓఇంచారు. ఈ కార్యక్రమంలో కొదుమూరి కోటేశ్వరరావు, రామిశెట్టి రాంబాబు, చాపలమడుగు నరసింహారావు, లచ్చు నాయక్, తాళ్లూరి అచ్చయ్య, గోపు రామకృష్ణ, పవన్, ధరావత్ చందా, పోగుల శ్రీను పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

*జూలూరుపాడు, జనవరి 1 - ప్రభాతవార్త:*



నూతన సంవత్సర వేడుకలను మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి నుంచి పిల్లలు పెద్దలు, యువకులు 2023వ సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యువత కేరింతలతో నూతన సంవత్సరానికి స్వాగతించి సంబురాల్లో పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు కేకులు కొనుగోలు చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, మంగీలాల్ నాయక్, నరసింహారావు, నవీన్‌లు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

*కొత్తగూడెం, జనవరి 1 - ప్రభాతవార్త:*



కొత్తగూడెంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, ఆల్బర్ట్ పాల్గొని కేక్ కట్ చేరశారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విల్సన్, సుబ్రహ్మణ్యం, సైమన్, మురళీకృష్ణ, బిక్షపతి, అల్లి రాఘవులు, వెంకటేశ్వరరావు, రమేష్, కమల్, ఐలయ్య పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

*కొత్తగూడెం, జనవరి 1 - ప్రభాతవార్త:*



రాజ్‌మహ్మద్ జాన్‌బీ స్వచ్ఛంద సేవా సంస్థ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఖమ్మంలోని తన నివాసంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. రజాక్ కుటుంబ సభ్యులందరి సహకారంతో ఏర్పాటైన ట్రస్టు ఆధ్వర్యంలో మొట్టమొదటి సారి రుద్రంపూర్ గ్రామంలో ఫ్రీజర్ బాక్స్ ఫ్రీ సర్వీస్‌తో పాటు



చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, పేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగ సీతారాములు, నాగేంద్ర త్రివేది, ట్రస్టు చైర్మన్ పాషా, జునెద్, ఐఎన్‌టీయూసీ నాయకులు ఎండీ రజాక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులతో నూతన సంవత్సర వేడుకలు

*పాల్వంచ, జనవరి 1 - ప్రభాతవార్త:*

దివ్యాంగులతో నూతన సంవత్సర వేడుకలను పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఖాజామియా, కొమర్రాజు విజయ్, రాము నాయక్, నవభారత్ కోటి, భీమా, బాబు, సాంబయ్యలు పాల్గొన్నారు.






## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

*చండ్రుగొండ, జనవరి 1 - ప్రభాతవార్త:*



మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళలు తమ ఇంటి వాకిళ్లను ముగ్గులతో తీర్చిదిద్దాఉ. దేవాలయాలు, చర్చీలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు, పూజలు చేశారు. నూతన సంవత్సరంలో ప్రజలకు అన్ని మంచి జరిగి అభివృద్ధి బాటలో పయనించాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నూతన సంవత్సరానికి పురస్కరించుకొని కేక్‌లు కట్ చేశారు.




## ఎమ్మెల్యేను కలిసిన ఏఐటీయూసీ నాయకులు

*చుంచుపల్లి, జనవరి 1 - ప్రభాతవార్త:*

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా ఏఐటీయూసీ గెలిపొందిన సందర్భంగా సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువ కప్పి సత్కరించారు. అభినందనలు తెలిపారు. అదే విధంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాను ఏఐటీయూసీ భూపాలపల్లి నాయకుడు నాగరాజు, శోభన్, మాజీ ఎంపీటీసీ బదావత్ వెంకన్నలు పాల్గొన్నారు.



## జెడ్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

*కొత్తగూడెం, జనవరి 1 - ప్రభాతవార్త:*

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయ వైస్ చైర్మన్, కొత్తగూడెం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మోరె భాస్కర్, మాజీ సర్పంచ్ హలావత్ రుక్మిణి, తొగరు రాజశేఖర్, రాజుగౌడ్, భూక్యా రాంబాబు, ఎంపీటీసీ కూసన వీరభద్రం, హుస్సేన్, బుజ్జి మదు, ఐలయ్యలు పాల్గొన్నారు.

# హ్యాపీ న్యూ ఇయర్ జోష్

-ప్రత్యేకంగా చర్చిల్లో ప్రార్థనలు
-పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో న్యూ ఇయర్ వేడుకలు
-పలు పార్టీల, యూనియన్ కార్యాలయాల్లో స్వీట్ల పంపిణీ
-ఆనందంలో యువత కేరింతలు



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1ః**

పినపాక నియోజకవర్గంలో న్యూ ఇయర్ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. కొత్త ఆశలు సరికొత్త ఆశయాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ హ్యాపీ న్యూ ఇయర్ జోష్‌తో ఒకరినొకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆనందోత్సాహాలతో కేక్‌లు కట్ చేసి పంచి పెట్టారు. యువత కేరింతలు కొడుతూ ఆనందంతో బాణా సంచాలు కాల్చి బైక్ ర్యాలీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్త సంవత్సరం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

**-మణుగూరు ఎమ్మెల్యే నివాసంలో...**

మణుగూరు ఎమ్మెల్యే తన నివాసంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు న్యూ ఇయర్ కేక్ కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఎలాంటి కష్టాల బారిన పడకుండా కుటుంబంతో కలిసి



ఆనందంతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా శోభాయాత్ర

**పినపాక, జనవరి 01, ప్రభాతవార్త**

మండల పరిధిలోని బయ్యారం, పినపాక, గ్రామాల్లో శ్రీరామ జన్మభూమి అయోధ్య అక్షింతలతో భక్తులు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం పినపాక సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు శ్రీరామ జన్మభూమి అయోధ్య అక్షింతలను భక్తులతో కలిసి ఊరేగింపుగా ప్రారంభించారు. రామాలయం ఆలయ ధర్మకర్త ఎర్ర ప్రగడ రామూర్తి ఇంటినుంచి యాత్రను ప్రారంభించారు. అదేవిధంగా ఇ.బయ్యారం గ్రామ పంచాయతీలో గల దుర్గమ్మ అమ్మవారి ఆలయం నుంచి మహిళా భక్తులు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామ నామాన్ని జపిస్తూ శోభాయాత్రను కన్నుల పండుగగా నిర్వహించారు. అయోధ్య పూజిత శ్రీరామ అక్షింతలు గడప గడపకు చేరవేస్తూజనవరి 22న భక్తులు చేయవలసిన పూజా విధానాన్ని ప్రతి కుటుంబానికి ఆలయ కమిటీ సభ్యులు వివరించారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పగల గొప్ప శ్రీరామ మందిర నిర్మాణ ప్రాధాన్యత గురించి భక్తులకు కమిటీ సభ్యులు తెలియజేశారు. శోభాయాత్ర కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న డీఎస్పీ

**పాల్వంచ క్రైం, జనవరి 1 – ప్రభాతవార్త:**



జిల్లాలోని పాల్వంచ మండలంలో ఉన్న పెద్దమ్మతల్లి ఆలయంలో డీఎస్పీ వెంకటేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీఎస్పీతో పాటు సీఐ వినయ్, పాల్వంచ టౌన్ ఎస్సై రాము, రూరల్ ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



## కరాటె విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1 ః**

మణుగూరు మండలంలో కరాటె శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సోమవారం తన నివాసంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సర్టిఫికేట్లు అందజేశారు. విద్యార్థులు నేర్చుకున్న విద్యకు తగిన విధంగా గుర్తింపు పత్రాలు, వారు సాధించిన వివిధబెల్టులను విద్యార్థులకు అందజేసి అభినందనలు తెలిపారు.

## ప్రార్థనా మందిరంలో దుస్తుల పంపిణీ

- వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవరావు

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 01:**



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం వృద్ధులు, వితంతువులు, యవనస్తులకు దుస్తులను కృపా యువజన సం ఘం వ్యవస్థాపక అధ్యక్షులు మందా సంజీవరావు పంపిణీ చేశారు. మంచుకొండ గ్రామంలో క్రీస్తు కృప ప్రార్థనా మందిరం వారిచే నూతన వస్త్రాలను వారికి అందచేశారు. 2023 వీడ్కోలు పలుకుతూ 2024లో అడుగు పెట్టిన సందర్భంగా కేక్ కట్ చేసి దేవుని మహిమ ప్రతి ఒక్కరికీ కలుగచేయాలని ఈ సందర్భంగా ప్రార్థనలు చేశారు. సెక్రటరీ నిరీక్షణ నాగమణి ఆదరణగా నిలబడ్డ మంచుకొండ యువజన సంఘం చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సుశేశం, నరేష్, చంటి, శేషయ్య పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**కొత్తగూడెం లీగల్, జనవరి 1 – ప్రభాతవార్త:**

2024 నూతన సంవత్సర వేడుకలను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. జిల్లా జడ్జితో పాటు ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి రామారావు, మొదటి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సుచరిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, ప్రధాన కార్యదర్శి రావిలాలరామారావు, దుంద్ర రమేష్, సాహు సంతోష్ లాల్, మనోరమ తదితరులు పాల్గొన్నారు.



## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన బీటీపీఎస్ కాంట్రాక్టర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1 ః**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును సోమవారం మణుగూరులోని తన నివాసంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) లోకల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీటీపీఎస్ సీఈ బిచ్చన్నను కలిసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ముక్కు వెంకటనర్సా రెడ్డి, ఉపాధ్యక్షులు నరేష్, సెక్రటరీ సల్వాది రామకృష్ణ, ట్రెజరర్ మయ్య ప్రణయ్‌కుమార్, సభ్యులు రాజారాం, రాము, యశ్వసి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని సన్మానించిన కొత్వాల

**పాల్వంచ, జనవరి 1 – ప్రభాతవార్త:**



ఖమ్మంలో రెవెన్యూశాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముతనతయ్య, సీనియర్ అడ్వకేట్ పిట్టల రామారావు, పాత పాల్వంచ చారీ, ధర్మచౌత్ ఉపేందర్‌లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందించారు.

# నేడు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ షెడ్యూల్ వివరాలు

ఖమ్మం, జనవరి 1, ప్రభాతవార్త ః ప్రజాపాలన 4వ రోజు మంగళవారం జిల్లాలో 21 మండలాలు, 4మున్సిపాలిటీల పరిధిలోని 114ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మండలం/గ్రామ/మున్సిపాలిటీలో గ్రామ సభల నిర్వహణ జరుగుతుందన్నారు. ఉదయం షెడ్యూల్లో 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు బోనకల్ మండలం చినబీరవల్లి, రావినూతల, చింతకాని మండలం, ఏన్కూరు మండలం, రాయమదారం, నూకాలంపాడు, కల్లూరు మండలం పేరువంచ, ముచ్చారం, కామేపల్లి మండలం ముచ్చర్ల, సాతానిగూడెం, ఖమ్మం రూరల్ మండలం కొండాపురం, మంగళగూడెం, కొణిజర్ల మండలం తీగలబంజర, చిన్నగోపతి, కూసుమంచి మండలం చేగొమ్మ, పెరికసింగారం, కొత్తూరు, మధిర మండలం సిద్దినేనిగూడెం, మునగాల, మధిర మున్సిపాలిటీలో 10వ వార్డు, ముదిగొండ మండలం కమలాపురం, మాదాపురం, నేలకొండపల్లి మండలం మోటాపురం, రావిగూడెం, పెనుబల్లి మండలం భావన్నపాలెం, కందిమల్ల వారి బంజర, రఘునాథపాలెం మండలం రఘునాథపాలెం, గణేశ్వరం, వి వెంకటాయపాలెం, సత్తుపల్లి మున్సిపాలిటీలో 19వ వార్డు, 10వ వార్డు, సత్తుపల్లి మండలం కిష్టారం, తొడితాళగూడెం, సింగరేణి మండలం బాజుమళ్ళాయిగూడెం, పొలంపల్లి, తల్లాడ మండలం ముద్దునూరు, తల్లాడ, తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు, తిరుమలాయపాలెం, జూపెడ, వేంసూరు మండలం దుద్దేపూడి, కల్లూరుగూడెం, వైరా మండలం అసన్నగూర్తి, విప్పలమడక, వైరా మున్సిపాలిటీలో 7వ వార్డు, ఎర్రుపాలెం మండలం పెగళ్ళపాడు, చొప్పకట్లపాలెం గ్రామాల్లో మధ్యాహ్నం షెడ్యూల్లో 2గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు బోనకల్ మండలం గోవిందాపురం (ఎల్), జానకిపురం, చింతకాని మండలం మత్కేపల్లి, లచ్చగూడెం, ఏన్కూరు మండలం గార్లవొడ్డు, నాచారం, కల్లూరు మండలం పుల్లయ్య బంజర, ఓబుల్తరావు బంజర, కామేపల్లి మండలం ఊట్కూరు, తాళ్ళగూడెం, ఖమ్మం రూరల్ మండలం ఎంవి పాలెం, తనగపాడు, కొణిజర్ల మండలం సాలెబంజర, పెద్దగోపతి, కూసుమంచి మండలం ముత్యాలగూడెం, రాజుపేట, ఎర్రగడ్డతండా, మధిర మండలం ఇల్లూరు, మధిర మున్సిపాలిటీలో 20వ వార్డు, 13వ వార్డు, ముదిగొండ మండలం గంధసిరి, యడవల్లి, నేలకొండపల్లి, చెన్నారం, మంగాపురంతండా, పెనుబల్లి మండలం రామచంద్రపురం, అదవిమల్లెల, రఘునాథపాలెం మండలం రఘునాథపాలెం, చింతగుర్తి, వి వెంకటయపాలెం, సత్తుపల్లి మున్సిపాలిటీలలో 11వ వార్డు, సత్తుపల్లి మండలం కొత్తూరు, కిష్టారం, సింగరేణి మండలం మాదారం, బోటితండా, ఉసిరికాయలపల్లి, తల్లాడ మండలం కేశవాపురం, తల్లాడ, తిరుమలాయపాలెం మండలం గోల్తండా, బాలాజీనగర్తండా, పైనంపల్లి, వేంసూరు మండలం భీమవరం, లచ్చన్నగూడెం, వైరా మండలం గొల్లెన్నపాడు, లింగన్నపాలెం, వైరా మున్సిపాలిటీలో 8వ వార్డు, ఎర్రుపాలెం మండలం తెల్లపాలెం, మామునూరులలో సభలు ఉంటాయి. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉదయం 18వ డివిజన్ శ్రీరాం హిల్స్, శ్రీరాంనగర్, 20వ డివిజన్ మానిక్యనగర్, గొల్లగూడెం 21వ డివిజన్ పాకబండబజార్, చెరువుబజార్, 22వ డివిజన్ శాంతినగర్, 23వ డివిజన్ ముస్తాఫానగర్, 25వ డివిజన్ బ్రాహ్మణబజార్, 26వ డివిజన్ చర్చి కంపౌండ్, సుగ్గలవారితోట, 27వ డివిజన్ శ్రీనివాసనగర్, 28వ డివిజన్ ప్రకాష్నగర్, 32వ డివిజన్ గాంధీనగర్, గుట్టలబజార్, మధ్యాహ్నం 18వ డివిజన్ శ్రీరామ్ హిల్స్, శ్రీరాంనగర్, 20వ డివిజన్ శాంతినగర్, 23వ డివిజన్ ముస్తాఫానగర్, 25వ డివిజన్ బ్రాహ్మణబజార్, 26 డివిజన్ చర్చికంపౌండ్, సుగ్గలవారితోట, 27వ డివిజన్ శ్రీనివాస్నగర్, 28వ డివిజన్ ప్రకాష్నగర్, 32వ డివిజన్ గాంధీనగర్, గుట్టలబజార్ ప్రాంతాలలో ప్రజాపాలన సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ప్రెస్క్లబ్లో టీజెఎఫ్ నూతన సంవత్సర వేడుకలు

**కేక్ కట్ చేసిన జర్నలిస్టులకు శుభాకాంక్షలు**

**జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**ప్రతి జర్నలిస్టు కుటుంబంలో ఈ ఏడాది వెలుగులు నింపాలి.... ఆకుతోట**




ఖమ్మం, జనవరి 1, ప్రభాతవార్త ః నూతన సంవత్సరం 2024 వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) అనుబంధ ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖమ్మం ప్రెస్క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి పాల్గొని మాటా ్లడుతూ.... ప్రతి జర్నలిస్టు కుటుంబంలో ఈ ఏడాది వెలుగులు నిండాలని, ఆయురారోగ్యాలతో వారి కుటుంబంలో సుఖమయం కావాలని, ఐక్యంగా స్నేహభావంతో జర్నలిస్టులందరూ ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకలలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్రెడ్డి, టీఎస్ చక్రవర్తి, పిన్ని సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, జిల్లా నాయకులు మందుల ఉపేందర్, జిల్లా మహిళా ప్రతినిధి వంగూరి ఈశ్వరి, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, కోశాధికారి సీతారామ శాస్త్రీ, జిల్లా నాయకులు వల్లూరి సంతోష్, ఉత్కంఠం శ్రీనివాస్, పొన్నెబోయిన పానకాల రావు, యాదగిరి, పులి శ్రీను, బండి కుమార్, ఖాసీం, రోసిరెడ్డి, పప్పుల వేణుగోపాల్, నల్లమోతు శ్రీనివాస్, యాదగిరి, మధార్ సాహెబ్, వెంకటేశ్వర్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజాపాలన షెడ్యూల్ విడుదల

రఘునాథపాలెం ప్రభాతవార్త జనవరి 01: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ నాలుగోరోజు మంగళవారం జరిగే గ్రామాల వారీగా నిర్వహించ తలపెట్టిన గ్రామ సభల షెడ్యూల్ను రఘునాథపాలెం యంపిడివో రాఘవరపు రామకృష్ణ విడుదల చేశారు. మండల పరిధిలోని గణేశ్వరం, రఘునాథపాలెం, వి వెంకటాయపాలెం గ్రామాల్లో ఉదయం 8నుండి 12గంటల వరకు నిర్దేశించిన ప్రదేశాల్లో గ్రామ సభలు నిర్వహిస్తారు. షెడ్యూల్లో భాగంగా 2గంటల నుండి 6 గంటల వరకు చింతగుర్తి, రఘునాథపాలెం, వివి పాలెం గ్రామాల్లో ప్రజాపాలన సభలు జరుగుతాయి. ఈ సభల్లో దరఖాస్తుల స్వీకరణలో ప్రతిఒక్కరు ఆధార్కార్డు, రేషన్కార్డులు జతచేయాల్సి ఉంటుందని వివరించారు. విద్యుత్తు యూనిట్లు రాయితీ, మహాలక్ష్మీ, గ్యాస్, చేయూత, రైతుభరోసా, గృహజ్యోతి, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు



## రాష్ట్ర మంత్రులకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం శుభాకాంక్షలు

ఖమ్మం,జనవరి 1, ప్రభాతవార్త ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ చేనేత సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్రెడ్డిని ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో మంత్రులను నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర టీజీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎ శ్రీనివాసరావు, జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ వి సత్యనారాయణ, టీఎన్జీవో నాయకులకు వల్లోజి శ్రీనివాసరావు, బాలకృష్ణ, సుధాకర్, జయపాల్, రవిచంద్ర, క్రాస్ ఫోర్ జిల్లా అధ్యక్షులు బిక్కు, మాజీ అధ్యక్షులు కోడి లింగయ్య, కార్యవర్గ సభ్యులు, గెజిటెడ్ మహిళా అధ్యక్షులు ఉషశ్రీ, సుధారాణి, మంజుల, లావణ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాసరావు, ట్రెజరర్ శేషు ప్రసాద్, రాష్ట్ర 475 లెక్చరర్ నాయకులు కొప్పుశెట్టి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నయిమ్పాషా, వల్లోజి శ్రీనివాసరావు, కనపర్తి వెంకటేశ్వర్లు, ప్రసన్న కుమార్, డా॥ హరికిషన్, నవీన్బాబు, వేల్పుల శ్రీనివాసరావు, సంజీవరెడ్డి, జింక వెంకన్న, రామకృష్ణ, పుష్పరాజ్, పీవీఆర్ శాస్త్రీ, మోహన్, హరీష్, రమేష్ బాబు, సాదిక్ ఆలీ, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, షబ్బీర్పాషా, నారాయణ, మోదుగు వెంకటేశ్వర్లు, భాస్కర్, కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యత నివ్వాలి

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1 ః ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం ఏరియాలోని పీకేఓసీ-2 నందు నిర్వహించిన న్యూఇయర్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. నూతన ఉత్సాహంతో రక్షణ సూత్రాలు పాటిస్తూ లక్ష్యాలను అధిగమించాలన్నారు. తొలుత న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవో లక్ష్మీపతిగౌడ్, గని అధికారులు వీరభద్రుడు, రాంబాబు, డి.శ్రీనివాస్, కె.సురేష్, మదార్సాహెబ్, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వెలగపల్లి జాన్ తదితరులు పాల్గొన్నారు.




# పినపాక ఎమ్మెల్యే పాయంకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1:** నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, పలు సంఘాల నాయకులు, అభిమానులు మణుగూరులోని తన నివాసంలో కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు, పినపాక, గుండాల, ఆళ్లపల్లి మండలాల పలు శాఖల ప్రభుత్వ అధికారులతో పాటు పోలీసు, ఫారెస్టు శాఖ అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా మండలాల్లోని టీచర్స్ అసోషియేషన్ నాయకులు కలిసి న్యూ ఇయర్ శుభా కాంక్షలు తెలిపారు. మణుగూరులోని పలు అసోషియేషన్ నాయకులు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం, బూర్గంపాడు, గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు కలిసి ఎమ్మెల్యే పాయంకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ తమ తమ రంగాల్లో విజయం సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అందరికి ఆయన న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.







## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1:**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం మణుగూరులోని తన నివాసంలో 2024 నూతన సంవత్సరం "వార్త" దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ ప్రజల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తూ అగ్రగామిగా నిలుస్తున్న "వార్త"కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో అవినీతి, అక్రమాలు నిర్భయంగా, నిష్పక్షపాతంగా, ప్రజల స్ఫూర్తితో ప్రచురిస్తూ పత్రిక విలువలు కాపాడటంలో "వార్త" దిన పత్రిక ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక స్టాఫ్ రిపోర్టర్లు పిండిగ వెంకట్, ఈరెల్లి కిషోర్‌కుమార్, రిపోర్టర్లు కమటం వెంకన్న, ఎండీ రఫీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన పోలీసు అధికారులు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1 :**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును సోమవారం తన నివాసంలో మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్ల బయ్యారం, గుండాల, కరకగూడెం, బూర్గంపాడు, ఆళ్లపల్లి పోలీసు స్టేషన్ల సీఐలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ఎమ్మెల్యే పాయం న్యూఇయర్ కేక్ కట్ చేసి పోలీసు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పోలీసు స్టేషన్ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## పాయంను సన్మానించిన దోసపాటి

**అశ్వాపురం,జనవరి01,ప్రభాతవార్త.**

నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం శ్రీ శివ కామేశ్వరి గ్రూప్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరులోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరుగంటి రమేష్‌బాబు ఉదయలక్ష్మి మెడికల్ షాపు యజమాని కొర్లకుంట రాంబాబు మల్లాడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థులకు సహాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1 :**




శ్రీమంత్‌రెడ్డి ఎడికేషనల్ అండ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు మండలం సమితి సింగారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులకు రూ.3వేలు ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యం వితరణగా అందజేశారు. అదేవిధంగా మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దివ్యాంగ విద్యార్థికి రూ.3వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నిర్వహకులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, పి.అప్పారావు, బి.సుబ్బారెడ్డి, బివి రమణకుమార్, టి.రామిరెడ్డి, బి.సామ్యేల్, ఎం.మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన కోల్ ట్రాన్స్‌పోర్టర్స్



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1 :** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును సోమవారం మణుగూరులోని తన నివాసంలో మణుగూరు ఏరియా కోల్ ట్రాన్స్‌పోర్ట్ అసోషియేషన్ అధ్యక్షులు సూరం శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కోల్ ట్రాన్స్‌పోర్టర్లు కలిసి బుద్ధుడి విగ్రహం అందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల సత్యనారాయణ, రామారావు, ప్రసాద్, మాదాడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1 :**



రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సోమవారం ఖమ్మంలో మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటా రమేష్, గుడిపూడి కోటేశ్వరరావు, కుడితిపూడి కోటేశ్వరరావు, దొబ్బల వెంకటప్పయ్య, దాచపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కూరిని సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

**అశ్వాపురం,జనవరి01,ప్రభాతవార్త.**




నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుక్కూరి బ్రహ్మయ్యను ఎంపీపీ ముత్తినేని సుజాత కాంగ్రెస్ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ గొల్లగూడెం సర్పంచ్ తాటి సుజాత కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తినేని శ్రీనివాసరావు సదర్‌లాల్ బొబ్బల నాగేశ్వరరావు నంబూరి వెంకన్న వలబోజు మురళీకృష్ణ ప్రసాద్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**అశ్వాపురం,జనవరి01,ప్రభాతవార్త.**

నూతన సంవత్సర వేడుకలను సోమవారం మండలంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ నివాసంలో నిర్వహించగా కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ ముత్తినేని సుజాత ఆధ్వర్యంలో మణుగూరులోని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నివాసంలో కేక్ కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం సర్పంచ్ తాటి పూజిత కాంగ్రెస్ నాయకులు ముత్తినేని శ్రీనివాసరావు వేములపల్లి రమేష్ బూరెడ్డి వెంకటరెడ్డి తూము వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాసరెడ్డిని కలిసిన జడ్పిటిసి, నాయకులు



*గార్ల, జనవరి1 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గార్లమండల జడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మి, మహబూబాబాద్ జిల్లానాయకులు గుండావెంకటరెడ్డి, మాజిసర్పంచులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఖమ్మం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వారు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే లక్ష్యంతో కాంగ్రేస్ ప్రభుత్వం 4గ్యారంటీ పథకాలను ప్రజాపాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలుకు పూనుకుందని ఈసందర్భంగా వారు అన్నారు. మిగితా సంక్షేమపథకాలను దశలవారిగా అమలు చేస్తుందని, కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అన్నిరంగాల్లో మరింత అభివృద్ధిని సాధిస్తుందన్నారు. ఈసందర్బంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేక్‌ను కట్‌చేసి స్వీట్లుతినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పుల్లూరు మాజీసర్పంచ్ జాటోత్ రమేష్, ఉపసర్పంచ్ మాళోత్ సురేష్, మండల నాయకులు బాణోత్ హాతీరాం, బాదావత్ రవి, టిపిసిసి సోషల్‌మీడియా మండల ఇన్‌చార్జి గుడిచుట్టు నవీన్‌యాదవ్, ఉపాద్యాయ సంఘం నాయకులు జాటోత్ వీరన్న, తదితరులున్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసిన నాయకులు

*గార్ల, జనవరి1 ప్రభాతవార్త:*



నూతనంగా ఎన్నికైన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యను కాంగ్రేస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి సోషల్‌మీడియా మండల ఇన్‌చార్జీ గుడిచుట్టు నవీన్‌యాదవ్, మండల పరిధి బుద్దారం గ్రామ యూత్ నాయకులు క్కుల మహేష్,లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి, పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రేస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు సేవచేసే శక్తిని ప్రసాధించాలని కోరుకున్నారు.

## ఎమ్మెల్యేను ఆహ్వానించిన మండల నాయకులు:

ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యను సోమవారం ఆయన సొంతనివాసంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా మండల నాయకులు పల్లానర్సయ్య కుమార్తె వివాహ పత్రికను అందించి ఆహ్వానించారు. నాయకులు పాల్త్యికిషన్, యూత్‌కాంగ్రేస్ నాయకులు యాకూబ్‌పాష, గుగట్టు లెనిన్, పల్లా నర్సయ్య, తదితరులున్నారు.

## గార్ల రైల్వేస్టేషన్‌లోని సమస్యలను పరిష్కరించాలి

*గార్ల, జనవరి1 ప్రభాతవార్త:*
గార్ల రైల్వేస్టేషన్‌లోని ప్రయాణికుల మంచినీటి వసతితో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతు స్థానిక రైల్వే ప్రయాణికుల కమిటి ఆద్వర్యంలో సోమవారం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాళోత్ కవితను మర్యాద పూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు గార్లరైల్వేస్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఇంటర్‌సిటి, శాతవాహన,లను నిలుపుదల చేయాలన్నారు. ఎగువ, దిగువ ప్లాట్‌ఫాంలను పెంచాలని, స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా ప్యాసింజర్ రైళ్ళను యదావిధిగా తిరిగి కొనసాగించి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని, స్టేషన్‌అభివృద్ధికి నిధులు విడుదల చేయించి ఏర్పాటు చేపట్టుటకు కృషి చేయగలరని వినతి పత్రంలో కోరినట్లు వారు పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో రైల్వేప్రయాణికుల కమిటి పానుగంటి రాధాకృష్ణ, బూడిగే మురళిగౌడ్, మాళోత్‌బిక్కు, గందు భిక్షపతి, రమేష్‌నాయక్, సురేష్‌నాయక్, కందునూరి ఈశ్వరలింగం, సీతంపేట మాజీ సర్పంచ్ డాక్టర్ మాళోత్ చందర్, సంగిశెట్టి ప్రభాకర్, సిహెచ్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వెన్నం శ్రీకాంత్‌రెడ్డిని కలిసి ప్రజాప్రతినిధి, నాయకులు



*గార్ల, జనవరి1 ప్రభాతవార్త:*
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డిని ఎంపిటిసిల ఫోరం మండల అద్యక్షులు, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, కాంగ్రేస్ మండల కార్యనిర్వహక అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్, గార్ల2 ఎంపిటిసి పసుపులేటి సుజాత రామారావు, లు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు, శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు భవిష్యల్ మరెన్నో ఉన్నత పదవులను అలంకరించి ప్రజలకు మరింత సేవలందించుటకు శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రేస్ పార్టి ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకిచ్చిన 6గ్యారంటీలలో 4గ్యారంటీ పథకాల అమలుకు పూనుకున్నారని, మిగితా గ్యారంటీ పథకాలను దశలవారిగా ప్రవేశపెట్టి అమలు చేయనున్నారని తెలిపారు. కాంగ్రేస్‌పార్టితోనే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్దిని సాధిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాంపురం గ్రామశాఖ అద్యక్షులు ఎల్లంకి సాయికుమార్, మండలపు శ్రవణ్, నాయకులు, తదితరులు వారి వెంట ఉన్నారు.

## భక్తిశ్రద్దలతో 108 పర్యాయములు హన్‌మాన్ చాలీసా



*గార్ల, జనవరి1 ప్రభాతవార్త:*
మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో భక్తులు సోమవారం 108 పర్యాయములు హన్‌మాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్దలతో నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్బంగా ఆలయ అర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చారీలు స్వామి, అమ్మవారలకు వేదమంత్రోత్సరణాలతో అభిషేకాలు నిర్వహించారు. భక్తులు వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు ఆలయంలో స్వామివారికి. అమ్మవారలకు పూలమాలలు, పట్టువస్త్రాలు సమర్పించగా అర్చకులు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తజన భజనమండలి జక్కుల పాండురంగారావు, భక్తులు భక్తిశ్రద్దలతో 108 పర్యాయములు హన్‌మాన్ చాలీసా నిర్వహించారు. ప్రతియేటా శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ప్రతియేటా నూతన సంవత్సరాన్ని పురష్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 108సార్లు హన్‌మాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరుగుతుందని భక్తులు వేమిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదం స్వీకరించి స్వామివారి, అమ్మవారల కృపకు ప్రాప్తులైనారు. ఈకార్యక్రమంలో భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, పుల్లఖండం రాంబాబు, పుల్లఖండం కనకశేఖరం, టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, మాణిక్యమ్మ, భక్తజన మండలి జక్కుల పాండురంగారావు, తదితరులున్నారు.






## జీఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



*ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త1:*
ఇల్లందు ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం జాన్ ఆనంద్ నేతృత్యంతో నూతన సంవత్సవర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారంకార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకల సందర్భంగ కేక్‌కట్ చేసి అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. అనంతరంజీఎం మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో కార్మికులతోపాటు, సిబ్బంది, అధికారులు ఆనందగ ముందుకు సాగాలని, ప్రమాదాలు లేని సింగరేణిగా కొనసాగాలనిరక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్య సాధన దిశగ ముందుకు సాగాలని అ భగవంతున్న ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మల్లారపు మల్లయ్య, గిరిధరరావు, నరసింహరాజు, మోహన్‌రావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కనకయ్యను కలిసిన జీఎం



*ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త1:*
ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యేనుఅయన కార్యాలయంలో కలిసి పూల బొకేను అందజేసి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్బంగ ఎమ్మెల్యేకు ఒకమొక్కను సైతం అందజేశారు. ఈ కార్యాక్రమంలో అయన వెంట ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్య, కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ కిషోర్ పాల్గొన్నారు.

## అయోధ్య రామ మందిర చిత్రపట వితరణ

*త్రిపురారం,1జనవరి,ప్రభాతవార్త:*
హిందువుల ఆరాధ్యదైవం , ఏకపత్నివ్రతుడు, ఆదర్శప్రాయుడైన అయోధ్య రామయ్య ఆలయ నిర్మాణం ప్రారంభం సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ నుంచి మండల కేంద్రానికి వచ్చిన పూజిత అక్షింతలకు స్థానిక కోదండరామాలయంలో సోమవారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి కరె సేవకుడు కర్ర జానకిరామ్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి అక్షింతలను ఆయోధ్య రామ మందిర చిత్రపటం, సూచనా పత్రాలను ఆవిష్కరించి మండల కేంద్రంలోని పురవీధుల్లో శ్రీరామనామ స్మరణ చేస్తూ గడపగడపకు తీసుకెళ్లి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి జాన్‌రెడ్డి, చలపతిరెడ్డి, గౌరు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మల్లిఖార్జున్, వెంకట్‌రెడ్డి, వేణు, హరీష్, సిద్ధార్థ, అయోధ్య, తదితరులు ఉన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

*త్రిపురారం,1జనవరి,ప్రభాతవార్త:*
ఆంగ్ల నూతన సంవత్సర 2024 వేడుకలను ఆదివారం అర్థరాత్రి నుండి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఆనందోత్సవాల మద్య ప్రశాంతంగా, ఘనంగా జరుపుకున్నారు. రాత్రి పొద్దుపోయేవరకు యువకులు, మహిళలు ఇండ్లముందు రంగురంగుల ముగ్గులతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.




# వైభవంగా నూతన ఏడాది స్వాగత వేడుకలు

## ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే జారె

దమ్మపేట, జనవరి 1 ప్రభాతవార్త:
దమ్మపేట మండల వ్యాప్తంగా 2024 నూతన సంవత్సరానికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈక్రమంలో ఆదివారం అర్థరాత్రి పలు సంఘాలు, గృహ సముదాయాలు, పలు కూడలిల వద్ద 2024నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలను ఉత్సాహంగా జరిపారు. పలుచోట్ల కేక్‌లు కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఒకరికొకరు నూతన ఏడాది శుభాకాంక్షలను తెలుపుకున్నారు. ఉదయం నూతన ఏడాది నేపథ్యంలో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నూతన ఏడాదికి



స్వాగతం పలుకుతూ మహిళలు పెద్ద ఎత్తున పలు రకాల ఆకర్షనీయమైన రంగవల్లును గృహ సముదాయాల వద్ద వేశారు. కాగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మండలంలోని గండుగులపల్లిలో గల షేకేము ప్రార్థనా మందిరంలో జరిగిన నూతన సంవత్సర ప్రార్థనా కూటమిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె



మందిరంలో పాట పాడి అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘం తరపున ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించగా అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు అయోధ్య రామ మందిర్ అక్షింతలు

అశ్వారావుపేట రూరల్, జనవరి 1 ప్రభాతవార్త:
అయోధ్య శ్రీరామ జన్మభూమిలో ఈనెల 22న నిర్మిస్తున్న నూతన రామ్ మందిర్ ప్రతిష్ఠ పురస్కరించుకొని రామపూజిత అక్షింతలను గడప గడపకు అందజేసేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మందిరంలోని గర్భగుడిలో శ్రీ బాలరాముని నూతన విగ్రహ ప్రాణప్రతిష్ఠ చేసిన అక్షింతలు ఇప్పటికే అన్ని గ్రామాలకు చేరుకోగా వాటిని వృద్ధి చేసి అక్షింతలకు కలశ పూజ, శోభాయాత్రలు చేశారు. కాగా అట్టి రామపూజిత అక్షింతలను సోమవారం ఉదయం నుండి గడప గడపకు అందించేందుకు ఏర్పాట్లు చేసి పలు గృహాలకు అందజేశారు. ఈ నేపథ్యంలో శ్రీరామ, హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో అక్షింతలతో పాటు స్వామివారి ఫొటో, ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. 22న ఉదయం 11.30 గంటల నుండి అయోధ్యలో రామ్‌మందిర ప్రతిష్ఠ మొదలు కానున్న



నేపథ్యంలో భక్తులు ప్రత్యేక భజనలు చేసి 108 సార్లు శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే మహామంత్రంను 108 సార్లు జపించాలని, భజన కీర్తనలు నిర్వహించాలని కోరారు.

# దిబ్బగూడెం చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త
మండల పరిధిలోని మల్లాయిగూడెం పంచాయతీలో గల దిబ్బగూడెంలో గల సియోన్‌ప్రార్థనా మందిరంలో 2024 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం రాత్రి నుండి సోమవారం వరకూ ప్రార్థనామందిరంలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ క్రమంలో దేవునియందు భక్తిప్రపక్తులతో మత పెద్దల ఆధ్వర్యంలో ఆరాధనలు చేయడం, కేక్ కట్‌చేయడం జరిగింది. దేవుని గీతాలు ఆలాపన, పలు రకాల సాంస్కృతిక



కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్లిగూడెం, దిబ్బగూడెం, రామన్నగూడెం చెందిన సంఘస్థులు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ నారం రాజశేఖర్, పాస్టర్‌లు



ఎస్ సియోన్‌కుమార్, సాల్మన్ రాజు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసీలో నూతన సంవత్సర వేడుకలు



సతుపల్లి, జనవరి 01, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్టులో నూతన సంవత్సరం సందర్భంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి) ఆధ్వర్యంలో సత్తుపల్లి బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి భరణి , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ అజ్మద్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిష్టారం ఓసీ పీవో ఎంవి. నర్సింహారావు, సూపర్ వైజర్లు, అధికారులు, కార్మికులకు ఈ సందర్భంగా గుర్తింపు సంఘం నాయకులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ మైన్స్ ఇంచార్జి సాంబ శివరావు, మైనింగ్ సలహాదారుడు దేదాస్, ఏరిలే బాధ్యులు జాడి రవి, జనరల్ సిఫ్ట్ బాధ్యులు అల్లి శ్రీనివాస్, పిట్టర్ వివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయాలి

నడిగూడెం, జనవరి 1 ప్రభాతవార్త
ప్రభుత్వం మెగా డిఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించడాన్ని సా ్వగతిస్తూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలని జిల్లా డివైఎఫ్ఐ అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. ఏళ్ల తరబడి డిఎస్సీ కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారన్నారు. నిరుద్యోగులు ఉద్యమించకుండానే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం సమంజసమన్నారు. ఎన్నో పాఠశాలల్లో ఉపాధ్యా యుల పోస్టులు ఖాళీగా ఉండడంతో విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. పలు పాఠశాలల్లో పిఇటిలు లేక విద్యార్థులు క్రీడల్లో వెనుకబడుతున్నారన్నారు. వెంటనే మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు.

## ఆలయాల్లో ధనుర్మాస వేడుకలు

నడిగూడెం, జనవరి 1 ప్రభాతవార్త
మండల కేంద్రమైన నడిగూడెం శ్రీ కోదండరామస్వామి, రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం గ్రామాల్లో శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో సోమవారం ధనుర్మాస వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రోజుకొక పాశురాన్ని చదువుతూ వేడుకలను నిర్వహిస్తుండడంతో భక్తులు పెద్ద ఎత్తున వచ్చి గోదాదేవి అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు. ఈ నెల 14న గోదాదేవి కళ్యాణం నిర్వహించనున్నారు. నేడు గాజుల పూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి మంగళహారతులతో మహిళలు పూజలు నిర్వహించారు. ఒక వైపు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మరో వైపు ధనుర్మాస వేడుకల్లో భాగంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు- అలరించిన రంగవల్లులు
### దేవాలయాల్లో ప్రత్యేక పూజలు



అశ్వారావుపేట రూరల్, జనవరి 1 ప్రభాతవార్త
2024 నూతన సంవత్సర వేడుకలను అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన ఏడాదికి స్వాగతం పలికేందుకు గాను మహిళలు, యువత తమ తమ ఇంటి ఆవరణలో వివిధ రకాల రంగవల్లులను వేశారు. పలు ప్రధాన వీధుల్లో వేసిన వివిధ రకాల ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. పలుచోట్ల నూతన ఏడాది కేక్‌ను కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలుచేశారు. అదే విధంగా పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం, విఘ్నేశ్వర ఆలయం, శిరిడిసాయిబాబ మందిరాలు, మండలంలో చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో శనివారం భక్తులతో కిటకిటలాడాయి. పోలీస్‌లు పట్టణంలో ఆదివారం రాత్రి వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ



అశ్వారావుపేట రూరల్, జనవరి 1 ప్రభాతవార్త:
వార్త దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించబడిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. సోమవారం చాంబర్‌ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు శీమకుర్తి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించగా పలువురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పివి నర్సింహారావు, ఎస్‌కె మెహబూబ్, శీమకుర్తి తాతా శ్రీనివాసరావు, ఆర్యవైశ్య నాయకులు కొణిజర్ల ఉమామహేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు లోక్‌నాద్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

దమ్మపేట, జనవరి 1 ప్రభాతవార్త:
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ నేడు అనగా మంగళవారం దమ్మపేట మండలంలో పర్యటించి ప్రజాపాలన గ్రామ సభలలో పాల్గొని పలువురిని పరామర్శించనున్నారు. మండల పరిధిలోని కొమ్ముగూడెంలో ఓ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మందలపల్లి, దమ్మపేట, మల్కారం, పట్వారిగూడెం గ్రామాల్లో జరుగు ప్రజాపాలన గ్రామ సదస్సులో పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు.

# సర్వమానవాళికి ఏసు బోధనలు మార్గదర్శకాలు

**కారేపలి, జనవరి 1, ప్రభాతవార్త :**

సర్వ మానవాళికి ప్రభువు యేసుక్రీస్తు బోధనలో మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని తెలుపుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పాస్టర్లు సందీప్ రాజపుత్, కిషన్‌లాల్ సోమవారం పేర్కొన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో గల ప్రభు యేసు మందిరం నందు సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుయేసు మందిరం నిర్వాహకులు పురుషోత్తం ఆధ్వర్యంలో జిల్లా టీసీసీ అధ్యక్షులు తన్నీరు మధుసూదన్ పర్యవేక్షణలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేవుడే సమాజానికి అధిపతి అని, లోకంలోని ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలన్నదే ప్రభువు అభిమతమని తెలిపారు. మోక్షసాధన కోసం ప్రయాసపడు తున్న వారికి, కృషి చేస్తున్న వారికి యేసు జననం ఎంతూనా లాభకరమన్నారు. ఏసు ప్రభు సర్వలోక పాపాలనూ పరిహరించాడని ఆయన మీద విశ్వాసం ఉంచేవారి పాపాలు తొలగిసోయి మనశాంతి కలుగుతుందని తెలిపారు. క్రీస్తు సమాజంలో అణగద్రొక్క బడిన వారిని అక్కున




చేర్చుకున్నారన్నారు. సంఘ సంస్కర్తగా అప్పటి సమాజంలో మంచి మార్పు తీసుకురావడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. రాజ్యాంగం వంటి యూదుల పాత నిబంధన ధర్మశాస్త్రాన్ని సులభ తరం చేసి కొత్త నిబంధనగా బోధించినట్లు తెలిపారు. యేసుక్రీస్తు ఆధ్మాత్మిక బోధనలకు పలు యూదులు, మరికొన్ని కులాల వారు ప్రభావితులయ్యారు. సంవత్సరాల క్రితం భూమి పై ఉన్న మనుష్యులను రక్షించడానికి మానవులలో క్షమాగుణం పెంపొందించడానికి భువి నుండి దివికి వచ్చిన యేసు పుట్టిన రోజును క్రిస్మస్‌గా ప్రపపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. యేసు



కరుణామయుడుగా మారి తన కరుణా కటాక్షాలతో ఈ ప్రపంచానికి కాంతిని ప్రసరింపచేయడానికి తన రక్తాన్ని శిలువపై నవ్వుతూ చిందించిన మహోన్నత మానవతా మూర్తి అన్నారు. జీసస్ పేరు స్మరించిన వారి హృదయాలలో గూడు కట్టుకు పోయిన పాపాలు నాశనమైపోవడమే ప్రపంచ మానవాళికి ఆయన చూపిన మార్గదర్శకాలు అజరామరం, అనిర్వచనీయమైనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరెల్లి వెంకటేకశ్వరరావు, కొల్లి శ్రీనివాసరావు, వీరారెడ్డి, అజ్మీర సక్రు, అజ్మీర బాలాజీ, భూక్యా నరేష్, సురేస్, సోమ్లా, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**వైరా, జనవరి01,ప్రభాతవార్త:**

వైరా నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు అధ్యక్షతన కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కాంగ్రేస్ పార్టీ నాయకఉలు, కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథనయంలో కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని కోరారు. వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. వైరా నియోజకవర్గాన్ని మండల కాంగ్రేస్ ప్రెసిడెంట్ శీలం వెంకటనర్సిరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఏదునూరు సీతారాములు, జిల్లా కాంగ్రేస్ నాయకులు బొర్రా రాజ, కట్ల రంగారావు, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, సూరంపల్లి రామారావు, రాంపూడి రోశయ్యు, పగడాల మంజుల, దొబ్బల సౌజన్య, సత్తుపల్లి వెంకటేశ్వరరావు, స్వర్ణ నరేందర్, లచ్చిరాం, పొదిలి హరినాథ్, పమ్మి అశోక్, పాలేటి నర్సింహారావు, యడ్లపల్లి వీరయ్యు, బోళ్ళ గంగారావు, ఫణితి శ్రీను, మచ్చా బుజ్జి, కాంగ్రేస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## దివ్యాంగులకు చేయూతనివ్వడంలో అందరూ సహకరించాలి

**వైరా, జనవరి01,ప్రభాతవార్త:**

దివ్యాంగులకు చేయూతనివ్వడంలో అందరూ సహకరించాలని దివానయంగులను కూడా సాధారణ వ్యక్తులుగా పరిగణించి వారికి ఆత్మస్థైర్యాన్ని పెంచాలని, తద్వారా వారు కూడా సమాజంలో రాణించగలుగుతారని, 15 సంవత్సరాలలోపు దివ్యాంగులైన చిన్నారులకు వైరాలో భవిత కేంద్రం నందు ప్రత్యేక శిక్షణ ద్వారా వారిని సామాన్యులుగా తీర్చిదిద్దుతున్నారని బాధితులు కేంద్రాన్ని వినియోగించుకోవాలని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. తాటిపూడి గ్రామం నందు దివ్యాంగుడైన ఆవల బచ్చయ్య కుమారుడు రామారావుకు క్లబ్ సభ్యురాలు అయిన పదిమల పుష్పలత పుట్టినరోజు సందర్భంగా వీల్‌చైర్‌ను అందిస్తూ ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు,




కార్యదర్శి అబ్బూరి రమేష్, ఎంపిటిసి అల్లిక కాటమరాజు, స్వచ్ఛంద సేవకురాలు తాతా నిర్మల, కట్ల సురేష్, వైరా మండల ఐఈడి ఉపాధ్యాయులు తాళ్లూరి రవికుమార్, సతీష్, శ్రీరామ్, కవిత, నాగరాజు

## మండల ప్రజలకు అధికారుల శుభాకాంక్షలు

**కారేపల్లి,జనవరి 1, ప్రభాతవార్త :**

నూతన సంవత్సరం సందర్భంగా సింగరేని మండల ప్రజలకు మండల తహాశీల్దార్ వంకాయల సురేస్‌కుమార్, ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, సీఊ బి తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పాల రామారావులు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గడచిన సంవత్సరపు అనుభవాలను గమనించి రాబోయే కాలానికి పునాధులుగా వేసుకొని జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కాగా మండల వ్యాప్తంగా ప్రజా పాలనకు సంబ:దించిన షేడ్యూలు 2వ తేదీ నుండి యధావిధిగా కొనసాగుతుందని, ప్రజలందరూ ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కారేపల్లి,జనవరి 1, ప్రభాతవార్త :**

వైరా శాసన సభ్యులు మాలోత్ రామదాసునాయక్‌ను సోమవారం సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల వైరా పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్‌కు కేక్ తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




## బీఆర్ఎస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**కారేపల్లి,జనవరి 1,, ప్రభాతవార్త :**

ప్రజలందరూ సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా గడపాలని, విద్యార్థులు చదువులలో మంచి ఉత్తీర్ణత సాధించి జీవితంలో ఉన్న శిఖరాలు అధిరోహించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ సోమవారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్దానిక సినిమా హాల్ సెంటర్‌లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో వారు ఎంచుకున్న రంగాల్లో సమృద్ధిగా రాణించాలని ఉమాశకంర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ ధారావత్ మంగిలాల్, అజ్మీర వీరన్న, సర్పంచ్ బాణోత్ కుమార్, ఎంపీటీసీ ధర్మసోత్ శంకర్, బీసీ సెల్ అద్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, మండల యువజన నాయకులు బానోత్ కోటి, బానోత్ హనుమ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన మండల నాయకులు

**కారేపల్లి, జనవరి 1,, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను సోమవారం సింగరేణి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....త్వరలో మండలంలో పర్యటించాలని కోరినట్లు పేర్కొన్నారు. మంత్రులను కలిసిన వారిలో కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్, జిల్లా నాయకులు కోటి అప్పారావు పాల్గొన్నారు.

## గ్రామాలకు చేరిన రాములోరి తలంబ్రాలు



**కారేపల్లి,జనవరి 1, ప్రభాతవార్త :**

అయోధ్యలోని శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని ప్రతి గ్రామంలోని హిందూ కుటుంబాలకు చేరవల్సిన అక్షింతలను ఆయా గ్రామాలకు పంపిణీ చేశామని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు సోమవారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో భద్రపరచిన రాములోరి తలంబ్రాలను విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు సంబందించిన బాధ్యులకు (వీహెచ్పీ కార్యకర్తలు) పంపిణీ చేశారు. ఆయా గ్రామాలకు సంబంధించిన కార్యకర్తల ద్వారా ప్రతి ఇంటికి ఈ అంక్షింతలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలే కాకుండా అందుబాటులో ఉన్న ప్రరజలు సైతం సాయిబాబా ఆలయానికి వస్తే అక్షింతలను తీసుకువెళ్లవచ్చని జిల్లా ఉపాధ్యాక్షులు తెలిపారు. ఈ అక్షింతలను పూజ గతిలో భద్రపరచుకొని ఈ నెల 22వ తేదీన మధ్యాహ్నం 12గంటల 8నిమిషములకు అయోధ్యలోని శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట జరిగిన అనంతరం ఈ అక్షింతలను శిరస్సుపై వేసుకొని పెద్ద వారి ఆశీస్సులు పొందాలన్నారు.

# మంత్రులను సన్మానించిన తల్లాడ మండల నాయకులు





**తల్లాడ, జనవరి 1, (ప్రభాతవార్త)**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తల్లాడకు చెందిన కాంగ్రెస్ నాయకులు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరులో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని తల్లాడకు చెందిన నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తూము వెంకట నారాయణ, ఎర్రి నరసింహారావు, తహశీల్దార్ వేమిరెడ్డి రాఘవరెడ్డి, అయిలూరి వెంకటకోటారెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, దివెల కృష్ణయ్య, గంటల వెంకటాచారి, పోతురాజు కోటయ్య, గోవిందు శ్రీనివాసరావు కలిసి శుభాకాంక్షలు తెలపగా తల్లాడలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, చిత్తలూరి రమేష్ సన్మానించగా ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావును నాయకులు దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, అయిలూరి కోటారెడ్డి, గంటల వెంకటాచారి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, గొడుగునూరి లక్ష్మిరెడ్డి, అయిలూరి శ్రీనివాసరెడ్డి, గోవిందు శ్రీనివాసరావు కలిసి అభినందనలు తెలిపారు.

**మంత్రులను కలిసిన జర్నలిస్ట్‌లు...**
జర్నలిస్ట్‌లు ఎండి. బహదూర్, జి. నారాయణ, జి. బాబూరావు, సీతారాములు తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రసన్నన్ ఎన్నిక పట్ల జర్నలిస్టుల హర్షం

**తల్లాడ, జనవరి 1, (ప్రభాతవార్త)**
ట్రస్మా వైరా డివిజన్ కోశాధికారిగా ఎన్నికైన జర్నలిస్టుల జిల్లా కమిటి మెంబర్ టికె. ప్రసన్నన్ ఎన్నిక పట్ల తల్లాడ జర్నలిస్టులు ఎండి. బహదూర్, టికె. ప్రసన్నన్‌లు సోమవారం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి, నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఎండి. బహదూర్ మాట్లాడుతూ ట్రస్మా కమిటి కోశాధికారిగా టికె. ప్రసన్నన్ ఎన్నిక కావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సురేందర్‌రెడ్డి, దేవబత్తిని సీతారాములు, గొర్ల బాబూరావు, గొర్ల ప్రశాంత్, వేము విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లిలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

## వృద్ధులకు చీరలు పంపిణీ మా తలుపులు మీ కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయి ఎమ్మెల్యే డా. రాఘమయి




**సత్తుపల్లి, జనవరి 01, (ప్రభాతవార్త):**
నూతన సంవత్సర 2024 దినోత్సవ వేడుకలను సత్తుపల్లి పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, ఉద్యోగులు, నూతన సంవత్సర వేడుకలను ఆదివారం రాత్రి నుండి పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా యువతీ, యువకులు పాత సంవత్సర జ్ఞాపాలకు వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇంటి ముందర మహిళలు రంగవల్లులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో డీజే సాంగ్‌లతో ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడుకలు జురుపుకుంటూ రాత్రి 12 గంగల సమయంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి వాహనాలపై కేరింతలు కొట్టుకుంటూ సందడి చేశారు.

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సోమవారం పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డా. రాఘమయి సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్, విద్యానగర్, గాంధీనగర్ లలో చర్చిలలోపాటు వేంసూరు, తల్లాడ మరియు కల్లూరు, పెనుబల్లి మండలాల చర్చిలలో నిర్వహించిన ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు చర్చిల ఫాదర్‌లు ఈ ఐదేళ్ల కాలంలో మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని ప్రజల మన్ననలు పొందుతూ ఉన్నత పధవులు పొందాలని ఆ ప్రభువు ఆమెకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆశీర్వదించారు. పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ చర్చిలో ఏపిసిసి సంఘం అధ్యక్షుడు ఫాస్టర్ అలవాల కరుణాకర్ , ఏపిసిసి రాజకీయ విభాగం కన్వీనర్ పింగళి సామ్యూల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఎమ్మెల్యే డా. రాఘమయి కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మమ్ముల్ని మీరు నమ్మారు. దైవ దీవెనలు తోడై నాకు ఈ అవకాశం కల్పించారన్నారు. తాను బలవంతులతో తలపడి దేవుడి కృప, మీ అందరూ ఆశీర్వదించి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి ఈ స్థాయిలోకి తీసుకొచ్చారని, నా జీవితంలో మిమ్మల్ని మరిచిపోనని, మీకు ఏ సమస్య వచ్చినా మా తలుపులు మీ కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ క్రైస్తవ సోదర, సోదరీ మణులకు హామీ ఇచ్చారు.

అనంతరం వృద్ధ మహిళలకు చీరలు ఎమ్మెల్యే డా. రాఘమయి అందజేశారు. అనంతరం ఏపిసిసి అధ్యక్షులు, ఫాస్టర్ అలవాల కరుణాకర్ మాట్లాడుతూ ఏడాది కాలంగా నన్ను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని, అయినప్పటికీ దేవుడిమీద భారం వేసి ఎమ్మెల్యే డా. రాఘమయి గెలుపు కోసం కృషి చేసానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అలాగే స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో రిటైర్డు ఆర్టీసీ కార్మికుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ హాజరై కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు, క్రైస్తవ సోదరులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సండ్రకు అభినందనలు తెలిపిన చైర్మన్

**సతుపల్లి, జనవరి 01, (ప్రభాతవార్త):**
నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సత్తుపల్లి నియోజకవర్గంలోని పలువురు బీఆర్ఎస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖమ్మంలోని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య స్వగృహానికి వెళ్లి కేక్ కట్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సండ్ర వెంకట వీరయ్యను కలిసిన వారిలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు



వల్లభనేని పవన్, కౌన్సిలర్లు అద్దంకి అనీల్, రఘు, బీఆర్ఎస్ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.




## సండ్రకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**కల్లూరు, జనవరి 1, (ప్రభాతవార్త)**
నూతన సంవత్సరం సందర్భంగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యను సోమవారం కల్లూరు మండల బీఆర్ఎస్ నాయకులు ఖమ్మంలోని వారి నివాస గృహంలో కలిసి స్వీట్లు, బోకేలు అందజేసి, శాలువాలతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ బీఆర్ఎస్ నాయకులు, ఎఎంసి మాజీ డైరెక్టర్ కట్టా ఆర్లప్ప, కొరకొప్పు ప్రసాద్, నీలాద్రి డైరెక్టర్ బాణోత్ బాలు, వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు బొల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగు వితరణ



**తల్లాడ, జనవరి 1, (ప్రభాతవార్త)**
తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అంగర్ రిలీఫ్ ట్రస్ట్ కోఆర్డినేటర్ కెవి. ప్రసాద్ స్పానర్స్ చేసిన గొడుగును కొత్తగూడెం రోడ్డులో గల సోడా బండి యజమాని షేక్ మోసిన్‌కు సోమవారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ జాయింట్ సెక్రటరి కర్నాటి లక్ష్మారెడ్డి, డిస్ట్రిక్ జిఎల్టి కోఆర్డినేటర్ దారా శ్రీనివాసరావు, డిసి పూలబాల వెంకటేశ్వర్లు, సెక్రటరి నంబూరు కనక దుర్గా ప్రసాద్, ట్రెజరర్ బెల్లంకొండ ఆంజనేయులు, లయన్స్ క్లబ్ సభ్యులు కటికి వెంకటేశ్వర్‌రావు, పసుపులేటి నరసింహారావు, సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన చిన్ననాటి స్నేహితులు



**తల్లాడ, జనవరి 1, (ప్రభాతవార్త)**
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కల్లూరు జూనియర్ కళాశాలలో చదువుకున్న ఆయన చిన్ననాటి స్నేహితులు సోమవారం ఆయన స్వగ్రామమైన కల్లూరు మండల పరిధిలోని నారాయణపురంలో కలిసి శాలువాలతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలవటం కోసం అధికారులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు పొంగులేటిని కలవటం కోసం వందల సంఖ్యలో రాగా తోటి మిత్రులు మాత్రం ఆప్యాయంగా పలకరించి, కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారని సహచర మిత్రుడు బొగ్గుల వెంకట రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన చిన్న నాటి మిత్రులు సంగెపు వెంకటపుల్లయ్య, పెద్దబోయిన శ్రీను, అమీరుద్దీన్, చారి, దోసపాటి శ్రీను, పాపయ్య, మోహన్‌బాబు, ఉస్మాన్, నాగేంద్రబాబు, సత్యంరెడ్డి తదితరులున్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలి




నేలకొండపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త): ఎన్నికలలో గెలుపు, ఓటములు సహజమని, బిఆర్ఎస్ కార్యకర్తలు ఏమాత్రం అధైర్యపడ వద్దని, రాబోయే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2023కు వీడ్కోలు పలుకుతూ 2024 సంవత్సరంకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేసి అందరికి పంపిణీ చేసారు. అలాగే, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2024 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ శ్రేణులు పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, ఎస్‌కె.హుస్సేన్, కొండా కనకప్రసాదు, బాణోత్ శంకర్, చాగంటి మధుసూదనరావు, కమదనపు ప్రవీణ్, కోదాటి శ్రీనివాసరావు, నకిరికంటి సూర్యనారాయణ, పాపినేని వెంకటనారాయణ, కుక్కల సామేలు, సాగి రామారావు, పగిడిమర్రి అజయ్, దేవరశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.




## ముదిరాజ్ కులస్తులు ఐక్యం కావాలి




నేలకొండపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త): సమస్యల పరిష్కారం కొసం ముదిరాజ్ కులస్తులు ఐక్యం కావాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు బైరు హరనాధ్‌బాబు పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని ఎస్సీ,బిసి కాలనీ నందు పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జండా దిమ్మె పై జండాను ఆయన ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, ముదిరాజ్ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పిట్టల వెంకటనర్సయ్య, కాశబోయిన అనంతరాములు, పిట్టల నాగేశ్వరరావు, కొప్పరపు జానకిరాములు, రావుల హనుమంతరావు, నర్రా శ్రీనివాసరావు, పిట్టల వీరభద్రం, కొప్పరపు ఉపేందరరావు, నార్ల మలుసూరు, తురక మహేష్, మేకల బాబు, గడ్డం గురవయ్య, గడ్డం లక్ష్మయ్య, కాశబోయిన సతీష్ , కైలాసపు రేణుకుమార్, అక్కి సైదులు, అవాల యల్లయ్య, అక్కి అప్పారావు, లింగం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సత్‌ప్రవర్తనతో మెలగండి-ఆదర్శవంతమైన జీవనాన్ని గడపండి




కామేపల్లి, (ప్రభాతవార్త): సమాజంలో ప్రతి ఒక్కరు సత్‌ప్రవర్తనతో మెలిగి ఆదర్శవంతమైన జీవనంను గడపాలని సింగరేణి విచారణ గురువులు రెవ.కనపర్తి ప్రకాష్, రెవ.గార వినయ్‌కుమార్ పిలుపునిచా ్చరు.నూతన సంవత్సరంను పురస్కరించుకుని కామేపల్లి ఆర్‌సిఎం చర్చిలో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవ సోదరులకు సీ ్వట్లను పంపిణీ చేసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.వేడుకల ప్రాధాన్యతను వివరించారు. క్రీస్తు సందేశంను చాటిచెప్పారు. క్రైస్తవ సోదరులు జీసస్‌సందేశానికి అనుగుణంగా నడుచుకుని క్రీస్తు ప్రేమలోజీవిం చాలని కోరారు.నడవడిక, జీవనవిధానం, ఆధ్యాత్మికత అందరికీ స్ఫూర్తినిచే ్చదిగా ఉండాలన్నారు.క్రమం తప్పకుండా ప్రార్థన జీవితాన్ని గడపటం మోక్షమార్గానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు.క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనల్లో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.జీసస్,నూతన సంవత ్సర గీతాలను ఆలపించారు.నూతనసంవత్సరాన్ని పురస్కరించుకుని విచారణ గురువులు రెవ.కనపర్తి ప్రకాష్, రెవ.వినయ్‌కుమార్,స్థానిక పంతులు శీలపాక వీరభద్రం,మాధవి దంపతులను శాలువా కప్పి సంఘస్తులు ఘనంగా సన్మానించారు.ఘనంగా నిర్వహించిన ఈ వేడుకల్లో పంతులు ఎస్.వీరభద్రం,శీలపాక వెంకటయ్య,శీలపాక శేషయ్య,చిలుముల ఆనందరావు,రాకేష్, చిప్పలపల్లి పుల్లయ్య,మార్కపూడి రాంబాబు,శీలపాక మహేష్,బుట్టి ప్రభాకర్,బుట్టి గోపి,బుట్టి నాగరాజు, చిలుముల గణేష్, వీరబాబు, శ్రీకాంత్,నలగాటి వీరయ్య,చిప్పలపల్లి మార్కు,ప్రవీణ్, మాగంటి సందీప్, భిక్షం, మంగతాయి, సునీత, చిలుముల ఉపేంద్రమ్మ, సిహెచ్ స్వరూప,మాగంటి నాగమణి, నాగలక్ష్మీ, కురం రాంబాయమ్మ,మేదర లక్ష్మీ,తేలూరి కురపమ్మ,సైదమ్మ,విజయ్, ప్రణయ్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారావుకు అంతర్జాతీయ తెలుగు మహాసభలకు ఆహ్వానం



కామేపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త): ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో 2వ,అంతర్జాతీయ తెలుగు మహాసభలు ఈనెల 5,6,7వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజ మహేంద్ర వరంలో జరుగనున్నవి.ఈ సభలలో దాదాపు 140దేశాలకు చెందిన తెలుగు కవులు, రచయితలు, కళాకారులు తమ తమ కళా నైపుణ్యం ప్రదర్శించనున్నారు.కవితా విభాగం ఎస్ఆర్ఎస్ కొల్లూరి కథా విభాగం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ప్రముఖ గజల్ రచయిత కొత్తగూడెం రాజేష్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 104ఎఫ్‌డిహెచ్ఎస్ ఫార్మాసిస్ట్‌గా విధులు నిర్వర్తించే కవి, మిమిక్రీ కళాకారుడు అయిన కొత్తపల్లి కృష్ణారావు ఈ అంతర్జాతీయ తెలుగు మహా సభలకు ఆహ్వానం అందుకున్నారు.కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చేతుల మీదుగా అంతర్జాతీయ తెలుగు మహాసభలు ప్రారంభం కానున్నాయి.

# కామేపల్లిలో ఘనంగా న్యూఇయర్ వేడుకలు




కామేపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త): కామేపల్లి మండల వ్యాప్తంగా సోమవారం న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.నూతన సంవత్సరంను పురస్కరించుకుని ఒకరికొకరు పరస ్పరం శుభాకాంక్షలు తెలిపారు.స్వీట్లు, కేక్‌లు పంపిణీ చేసి సందడి చేసారు.వివిధ ఆలయాల్లో ,మందిరా ల్లో,చర్చిలలో ప్రత్యేక ప్రార్థనా కార్యక్ర మాలు నిర్వహించారు.కొత్త సంవత్సరం అన్ని విధాలుగా తమకు మేలు జరగాలని, ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, కరోనా మహమ్మారిని పూర్తిగా పారదోలాలని ప్రజలు వేడుకున్నారు.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వేడుకల ప్రాధాన్యత కొంత పెరిగింది. పాతలింగాల, పండితాపురం తదితర గ్రామాల్లో వేడుకలను సాంప్రదాయ బద్ధంగా వేడుకున్నారు.కామేపల్లి ఆర్‌సిఎం చర్చిలో నిర్వహించిన వేడుకలలో విచారణ గురువులు రెవ.కనపర్తి ప్రకాష్,రెవ.గార వినయ్‌కుమార్, పంతులు ఎస్.వీరభద్రం,శీలపాక వెంకటయ్య, శీలపాక శేషయ్య,చిలుముల ఆనందరావు,రాకేష్, చిప్పలపల్లి పుల్లయ్య, మార్కపూడి రాంబాబు,శీలపాక మహేష్,బుట్టి ప్రభాకర్,బుట్టి గోపి,బుట్టి నాగరాజు, చిలుముల గణేష్, వీరబాబు,శ్రీకాంత్,నలగాటి వీరయ్య, చిప్పలపల్లి మార్కు,ప్రవీణ్, మాగంటి సందీప్, భిక్షం, మంగతాయి, సునీత, చిలుముల ఉపేంద్రమ్మ, సిహెచ్ స్వరూప, నాగమణి, నాగలక్ష్మీ, రాంబా యమ్మ, మేదర లక్ష్మీ,తేలూరి కురపమ్మ,సైదమ్మ ,విజయ్, ప్రణయ్, ప్రణీత్ పాల్గొన్నారు.

## పేదలకు దుస్తుల పంపిణీ



కామేపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త): న్యూఇయర్ సందర్భంగా కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాయి లూసీ ఆధ్వర్యంలో వారి ప్రార్థన మందిరంలో న్యూఇయర్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.పేదలకు దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం భోజనం ఏర్పాటు చేసి ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ,ఆర్థిక సహాయం

తిపురారం,1జనవరి,(ప్రభాతవార్త): మండల కేంద్రానికి చెందిన జనకల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి సోమవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపి, 10వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కుమ్మరి విజయ్, అవిరెండ్ల సైదులు, బాలయ్య, నాగరాజు, తదితరులున్నారు.

## జిల్లా నూతన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ వీరశేఖర్

తిపురారం,1జనవరి,(ప్రభాతవార్త): నల్లగొండ జిల్లా నూతన పోలీస్ అధికారిగా సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన జి.చందనాదీప్తిని ఎస్ఐ క్రైకూరి వీరశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేటి నుంచి ఆరు గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**



కొత్తగూడెం, జనవరి 1 – ప్రభాతవార్త:

జనవరి 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు యధావిధిగా ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన ఆరు గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి 12ర గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు ప్రజల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన పథకాల దరఖాస్తుల స్వీకరించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. స్వీకరించిన ప్రతీ దరఖాస్తుకు రశీదు ఇవ్వడంతో పాటు ప్రత్యేకంగా రిజిస్టర్‌లో నమోదులు చేయాలని కలెక్టర్ చెప్పారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో గ్రామసేభలు నిర్వహించాలని చెప్పారు. రెండు రోజులు ప్రభుత్వ సెలవులు తదుపరి గ్రామ సభలు నిర్వహిస్తున్నందున దరఖాస్తు చేయడానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చే అవకాశంగా ఉందని, మహిళలకు వయో వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు.



## మణుగూరు ఏరియా ప్రత్యేకతను నిలబెట్టాలి

**-లక్ష్యాలను అధిగమించి అధికోత్పత్తి సాధించాలి**

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1 ః

ప్రతి ఒక్కరం చిత్తశుద్ధితో పని చేస్తూ మణుగూరు ఏరియా ప్రత్యేకతను నిలబెట్టాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలో జీఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన న్యూఇయర్ వేడుకల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి, రవాణలో లక్ష్యాలు అధిగమించి అధికోత్పత్తి సాధించాలన్నారు. యావత్ సింగరేణిలో మణుగూరు ఏరియాకు ప్రత్యేక స్థానం ఉందని, ఏరియా కీర్తిని నిలబెట్టేందుకు అందరూ కృషి చేయాలన్నారు. 2023 ఏప్రిల్ నుండి డిసెంబర్ 31 వరకు ప్రోగ్రెసివ్ ఉత్పత్తి 86.36 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 101.41 లక్షల టన్నులు సాధించి ఏరియాలో 117 శాతం నమోదైందన్నారు. అనంతరం ఆయా విభాగాల్లో పని చేస్తూ అత్యధిక మస్టర్లు చేసిన ఉద్యోగులకు, అధికారులకు ప్రోత్సాహక జ్ఞాపికలు అందజేశారు. తొలుత కేక్ కట్ చేసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి, ఎఎస్ఓ వెంకటరమణ, డీజీఎంలు కె.వెంకట్రావ్, అనురాధ, శ్రీనివాసమూర్తి, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వర్‌రావు, పీపి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంకు చేరిన అయోధ్య రాముల వారి అక్షింతలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరం బ్రాహ్మణ బజార్ నందు గల నరసింహ స్వామి దేవాలయం నుంచి ఖిల్లా బజార్ నుంచి రక్షా బజార్ మీదుగా ప్రభాత్ టాకీస్ నుంచి రామాలయం వీధి వరకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో కాశీ నుంచి వచ్చిన నాగ సాధువులతో కలిసి శ్రీరామచంద్రుని బాలా అక్షింతలను రాములు వారి దేవాలయంలో అందించడం జరిగింది. జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లా డుతూ.. 500 సంవత్సరాలలో మన పూర్వీకులకు దక్కని సువర్ణ అవకాశము మనకు దక్కినదని, శ్రీ రామచంద్రుని ప్రతిష్ట రోజున ప్రతి ఇంటి యందు స్వాభిమానం కోసం దీపాలు వెలిగించాలని, ప్రజలను రామభక్తులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాపని నాగ ఆకుల మురళి, పసుపు మర్తి సంతోషన, మారుతి శేషు, చౌడవరపు కిషోర్, దేవాలయ భక్తులు శ్రీరామపురం తమావా ర్యులు, చౌడవరపు మీనా, రమేష్, కోడుమూరి సుధారాణి, ప్రసన్న, కుంచపర్తి ప్రవీణ్, మారుతి విశాలి, మందా సరస్వతి, ధర్మేందర్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

సోమవారం బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్న టేకులపల్లి పోలీసులు



**- సుమారు 120 కేజీల గంజాయి పట్టివేత**

**- వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్**

కొత్తగూడెం క్రైం, జనవరి 1 – ప్రభాతవార్త:

గత నెల 28వ తేదీన ఉదయం పది గంటల సమయంలో కేఏ 38 ఏ 3677 అనే నంబరన గల వాహనంలో నిషేధిత గంజాయిని తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రమణారెడ్డి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీ నిర్వహించడం జరిగింది. పోలీసులు వాహన తనిఖీలు చేసునతన్నట్లు తెలుసుకున్న నింధితుడు నిషేధిత గంజాయిని ఉన్న తన వాహనాన్ని పెట్రోల్ బంక్ వెనుక వైపు వదిలేసి పారిపోయాడు. అప్పటి నుంచి ఆ వాహనం అక్కడ అనుమానాస్పదంగా ఉన్నట్లు స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఎస్సై రమణారెడ్డి ఆ వాహనాన్ని పంచుల సమక్షంలో సోదా చేయగా అందులో ఉన్న 3 ఇనుప బీరువాలను గ్యాస్ కట్టర్ ద్వారా తెరిచి చూడగా ఒక బీరువా భారీగా ఉండి రెండు బీరువాలలో గంజాయి ప్యాకెట్లను గుర్తించడం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ వినీత్ వెల్లడించారు. బీరువాలో ముందు భాగాన్ని ఖాళీగా ఉంచి బీరువా వెనుక నిషేధిత గంజాయిని అమర్చడానికి వీలుగా తయారు చేశారు. సుమారు 120 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన గంజాయి విలువ సుమారుగా రూ.30 లక్షల విలువ ఉంటుంది. వాహనం ఎవరి పేరు మీద ఉన్నదని విచారించగా మహ్మద్ షకీల్‌పాషా బీదర్, కర్ణాటక రాష్ట్రంలో అనే వ్యక్తి పేరు మీద రిజిస్టర్ అయి ఉందని తేలింది. మహ్మద్ షకీల్ పాషాను విచారించగా తాను కొద్ది రోజుల క్రితం తనకు తెలిసినటువంటి డ్రైవర్ అయిన మజార్ అనే వ్యక్తికి తన వాహనాన్ని కిరాయికి ఇచ్చారు. పరారీలో ఉన్న నింధితుడు మజార్ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టాం. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు చేపడుతుందని, నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు.



## నేడు జిల్లాలో పొంగులేటి పర్యటన

**పాలేరు నియోజకవర్గంలోని ప్రజా పాలన సభలకు హాజరు**



ఖమ్మం, ప్రభాతవార్త

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో నేడు పర్యటిస్తారని క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 8:30గంటలకు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11గంటలకు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో మార్కెట్ యార్డు, జేఎన్టీయూ కళాశాల స్థలాలను పరిశీలిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12:30గంటల నుంచి ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. తిరిగి మధ్యాహ్నం 2గంటలకు మంగాపురం తండాలో, సాయంత్రం 4:30గంటలకు కూసుమంచి మండలం ముత్యాలగూడెంలో జరిగే ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

## గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం ప్రభాతవార్త:

తెలంగాణ సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ శాఖ, జనరల్ గురుకుల ప్రాంతాలల్లో ఐదో తరగతి(5 టీజీసెట్ 2024) ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలకు నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 6లోగా దరఖాస్తు చేసుకోవలని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి వెంకటేశ్వర రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని తెలిపారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని గురుకులాల్లో మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.